జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి | శనివారం 23 మే 2026 | సంపుటి : 16 | సంచిక : 298 | పేజీలు : 8 | వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# రెండేళ్లలో రంగారెడ్డి జిల్లాలో అభివృద్ధి పరుగులు



### సంక్షేమ పథకాలను అర్హులందరికీ అమలు చేయడమే ప్రభుత్వ లక్ష్యం: జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి

### ఫ్యూచర్ సిటీ ప్రపంచ పెట్టుబడులకు స్వర్గధామం: ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

### ప్రజా పాలనలో అభివృద్ధి, సంక్షేమం జోడెద్దులా ముందుకు



**ఇబ్రహీంపట్నం మే 22 ప్రజాజ్యోతి:**

ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులందరికీ అమలు చేయడమే కాక ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం దోహదపడుతుందని ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ ఆవరణలో నిర్వహించిన జిల్లా స్థాయి కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని, ఈ యొక్క కార్యక్రమానికి హాజరైన జిల్లా శాసన సభ్యులు కాలే యాదయ్య, అరికెపూడి గాంధీ, ప్రకాష్ గౌడ్, వీర్లపల్లి శంకర్, కసిరెడ్డి నారాయణ రెడ్డి, మల్ రెడ్డి రంగారెడ్డిలతో కలిసి, ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిభిరం ప్రారంభించి, ప్రజలతో కలిసి బీపీ చెక్ చేసుకున్నారు. జిల్లా స్థాయి కార్యక్రమంలో రాష్ట్ర గీతాలాపనతో ప్రారంభించి, రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి సందేశాన్ని చదివి వినిపించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ... అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని, ప్రజా సమస్యలే పరిష్కారంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు. రెండేళ్ల కాలంలో రంగారెడ్డి జిల్లాలో అభివృద్ధి, సంక్షేమం జోడెడ్లలా పరుగులు తీసాయని అన్నారు. పది కార్యక్రమాల అమలులో భాగంగా జిల్లాలో 2 లక్షల 97000 మంది రైతులకు 722 కోట్ల రైతు భరోసా అందించడం జరిగిందని, రైతు బీమా పథకం కింద జిల్లాలో 735 మంది రైతు కుటుంబాలకు 367 కోట్ల ఆర్థిక సాయం అందించినట్లు వివరించారు. జిల్లాలో ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్ల చొప్పున పట్టణ ప్రాంతాలను మినహాయిస్తే జిల్లాలో 16,0 50 ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యాయని వీటికి 22 కోట్ల నిధులు విడుదల చేసినట్లు వెల్లడించారు. జిల్లాలో మూడు లక్షల 52000 మంది లబ్ధి చేకూరేలా లక్ష ఆరువేల కొత్త రేషన్ కార్డులు అందించినట్లు తెలిపారు. జిల్లాలో 1,91,000 మంది లబ్ధిదారులకు ఆసరా పింఛన్లను అందిస్తున్నామని 293 వేల మంది పేద మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశామని ఆయన అన్నారు. జిల్లాలో మహిళల ఉచిత ప్రయాణంలో భాగంగా 203 కోట్ల టికెట్లను మహిళలకు అందించి ఉచిత ప్రయాణాలను కల్పించడం ద్వారా ప్రభుత్వం 977 కోట్ల ఆర్థిక భారాన్ని మోస్తుందని తెలిపారు. - మిగతా 7లో

# ఐపీఎల్ చివరి మ్యాచ్లో "భారీగా బ్లాక్లో టిక్కెట్ల దందా"

### కాంప్లిమెంటరీ పాసులు బ్లాక్లో అమ్ముతున్న నిందితులను పట్టుకున్న పోలీసులు



**ఉప్పల్, మే 22, ప్రజా జ్యోతి :**

ఐపీఎల్ 2026 లో భాగంగా శుక్రవారం 67వ మ్యాచ్ ఎస్ఆర్హెచ్ వర్సెస్ ఆర్ సి బి జట్ల మధ్య జరగనుంది, హైదరాబాదులోని ఉప్పల్ స్టేడియంలో జరగనున్న చివరి మ్యాచ్,భారత క్రికెట్ స్టార్ విరాట్ కోహ్లీ వస్తుండడంతో ఈ మ్యాచ్ చూసేందుకు అభిమానులు ఎంతో ఆసక్తి చూపిస్తున్నారు, ఈ క్రమంలో క్రికెట్ అభిమానుల ఆశను నిరాశ కలిగిస్తూ భారీ బ్లాక్ టికెట్ల దందా వెలుగులోకి వచ్చింది, మ్యాచ్ లను ప్రత్యక్షంగా చూసేందుకు సామాన్య అభిమానులకు టికెట్లు దొరకడం గగనంగా మారిన తరుణంలో కొందరు కేటుగాళ్లు ఉచితంగా వచ్చే కాంప్లిమెంటరీ టికెట్లను సైతం పక్కదారి పట్టించి బ్లాక్లో విక్రయిస్తూ పోలీసులకు దొరికారు సెలబ్రిటీలు అధికారులు వివిఐపీలు ఉచితంగా ఇచ్చే అత్యంత విలువైన కాంప్లిమెంటరీ టికెట్లు బహిరంగంగా బ్లాక్ లోకి రావడం కలకలం రేపింది సాధారణ టిక్కెట్ల తో పాటు ఈ ఉచిత పాసులను అక్రమార్కులు సామాన్య మానవులకు భారీ ధరలకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు ముందస్తు చర్యల్లో భాగంగా ఉప్పల్ స్టేడియం పరిసరాల లో రహస్యంగా నిఘా పెట్టిన రాచకొండ టాస్క్ఫోర్స్, స్థానిక పోలీసులు,బ్లాక్లో టికెట్లను విక్రయిస్తున్న నలుగురు నిందితులను పట్టుకున్నారు,

వారిని అదుపులోకి తీసుకొని వారి వద్ద ఉన్న అక్రమ టికెట్లను నగదును మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు అలాగే నలుగురు నిందితులను ఎస్ఓటి అధికారులకు అప్పగించారు ఈ కాంప్లిమెంటరీ టికెట్లు నిందితుల వద్దకు ఎలా వచ్చాయి, వీటి వెనక ఇంకెవరైనా ఉన్నారా ? ఈ బ్లాక్ టికెట్ల దందా ఎప్పటినుంచి కొనసాగుతుంది అన్ని కోణాలలో పోలీసులు ఆరా తీస్తున్నారు మ్యాచ్ సమయంలో అభిమానుల అవసరాన్ని ఆసరాగా చేసుకుని భారీగా డబ్బులు వసూలు చేస్తున్న ముఠాలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు అధికారులు తెలిపారు

# ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకోవద్దు

6



# 99 రోజుల కార్యాచరణ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సమావేశం

### - పాల్గొన్న పి ఎస్ సి చైర్మన్ ఆర్కెపూడి గాంధీ



**శేరిలింగంపల్లి,మే 22 (ప్రజాజ్యోతి):**

కొంగర కలాన్ లోని రంగారెడ్డి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం(కలెక్టరేట్ కాంప్లెక్స్) సమావేశం మందిరంలో జరిగిన 99 రోజుల కార్యాచరణ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక రంగారెడ్డి జిల్లా స్థాయి సమీక్షా సమావేశంలో గౌరవ ప్రభుత్వ చీఫ్ విప్,ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు మల్ రెడ్డి రంగారెడ్డి ప్రకాష్ గౌడ్,కాలే యాదయ్య,వీర్లపల్లి శంకర్, కసిరెడ్డి నారాయణ రెడ్డి,చైర్మన్లు కోదండారెడ్డి, చల్లా నర్సింహ రెడ్డి,మల్ రెడ్డి,రామిరెడ్డి, జగదీశ్వర్,కలెక్టర్ నారాయణ రెడ్డి, అడిషనల్ కలెక్టర్లు చంద్రారెడ్డి,కిరణ్మయి తో కలిసి పాల్గొన్న పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ.... ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందివ్వడమే ప్రభుత్వ లక్ష్యం అని,ఎలాంటి తారతమ్యాలు లేకుండా లబ్ధిదారుల ఎంపిక జరగాలని,ప్రతి పేదవాడికి సంక్షేమ పథకం అందేలా అధికారులు కృషి చేయాలని,పేదవారు కన్న కల ఇందిరమ్మ ఇల్లు అని,పేదవారికి భారం కాకుండా ప్రభుత్వం అన్ని రకాల నిర్ణయాలు తీసుకుంటుంది. పేదవారి కలను రాష్ట్ర ప్రభుత్వం నెరవేరుస్తుంది అని,అర్హులైన,నిజమైన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్,ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు,పింఛన్లు కొరకు అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని, ప్రతి ఒక్కరికి అందేలా చూడలని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ప్రజా ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించి రెండు సంవత్సరాల మూడునెలలు పూర్తయ్యింది. ఆర్థిక సవాళ్లను అధిగమిస్తూ, సంక్షేమం, అభివృద్ధి విషయంలో రాజీపడకుండా మన ప్రభుత్వం పని చేస్తోంది. మేం పాలకులం కాదు... సేవకులం అన్న భావనతో ప్రజల ఆకాంక్షలు, అవసరాలే కేంద్ర బిందువుగా నిత్యం శ్రమిస్తున్నాం.ప్రతి నిర్ణయంలో ప్రజల మేలు, సామాజిక బాధ్యత, రాష్ట్ర భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుంటున్నాం అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ప్రభుత్వ పథకాలు అంటే కాగితాలపై కాదు... ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పు తేవాలన్నది మా సంకల్పం.ఆ ఉద్దేశంతోనే "ప్రజాపాలన - ప్రగతిప్రణాళిక" పేరుతో కార్యక్రమాన్ని ప్రారంభించాం.మార్చి 6 నుండి 99 రోజుల పాటు, గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు, అన్ని శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమం ఒక ఉద్యమంలా సాగాలి.ఊరు,వాడ సమస్యల పరిష్కారమే పరమావధిగా ప్రతి అధికారి పని చేయాలి.వేగంగా ఫైళ్ల క్లియరెన్స్, ప్రభుత్వ కార్యాలయాల్లో పరిశుభ్రత, నిర్ణయాల్లో పారదర్శకత ఉండాలని ఉద్దేశ్యంతో కార్యక్రమంను ఏర్పాటు చేయడం జరిగినది అని పిఎసి చైర్మన్ గాంధీ అన్నారు.మహాలక్ష్మి... ఉచిత బస్సుసౌకర్యం, ?500 కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్ళు, మహిళా సాధికారత వంటి పథకాలు అర్హులకు చేరేలా చూడలని ఇది మన అందరి బాధ్యత అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈకార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, నాయకులు ,కార్యకర్తలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మోయామోయా వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

– మలక్ పేట యశోద ఆసుపత్రి న్యూరో సర్జన్ డాక్టర్ జయానంద్ సుదీర్

– మలక్ పేట యశోద ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స




**రాజేంద్రనగర్, మే 22 (ప్రజా జ్యోతి):** మోయామోయా వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మలక్ పేట యశోద ఆసుపత్రి న్యూరో సర్జన్ డాక్టర్ జయానంద్ సుదీర్ తెలిపారు. మలక్ పేట యశోద ఆసుపత్రిలో మోయామోయా వ్యాధికి సంబంధించిన శస్త్రచికిత్స విజయవంతమైన సందర్భంగా గురువారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మలక్ పేట యశోద ఆసుపత్రి సీనియర్ కన్సల్టెంట్ న్యూరో సర్జన్ డాక్టర్ జయానంద్ సుదీర్ మాట్లాడారు. మోయామోయా వ్యాధి వల్ల మెదడుకు రక్తప్రసరణ తగ్గిపోవడంతో పునరావృత ట్రాన్సి యెంట్ ఇస్కిమిక్ అటాక్స్, స్ట్రోక్, చేతులు లేదా. కళ్ల బలహీనత, మాట తడబడటం, ఫిట్స్, స్పృహ కోల్పోవడం వంటి సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని తెలిపారు. ఇటీవల పంజాబ్ రాష్ట్రానికి చెందిన 54ఏళ్ల మహిళ మోయామోయా వ్యాధితో బాధపడుతూ మలాక్పెట్ యశోద ఆస్పత్రి వైద్యులను సంప్రదించగా సీనియర్ కన్సల్టెంట్ న్యూరోసర్జన్ డాక్టర్ జయానంద్ సుధీర్ ఆధ్వర్యంలో ప్రత్యేక న్యూరోవాస్కులర్ వైద్య బృందం రోగికి అత్యాధునిక సెరెబ్రోవాస్కులర్ బైపాస్ శస్త్రచికిత్సలు నిర్వహించి విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు. ఇలాంటి వ్యాధితో ఎవరైనా బాధపడితే వైద్యులను వెంటనే సంప్రదించాలని సూచించారు. ఈ సమావేశంలో డా.జయానంద్ సుధీర్, డైరెక్టర్ గోరుకంటీ పవన్, యూనిట్ హెడ్ కె.శ్రీనివాస్ రెడ్డి, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర తదితరులు పాల్గొన్నారు.

## ఫుడ్ సేఫ్టీ ట్రైనింగ్ సర్టిఫికేషన్ శిక్షణ కార్యక్రమం

–జోనల్ కమిషనర్ నారాయనన్ అమిత్ ఐఏఎస్ అదనపు కమిషనర్ సుభద్ర దేవి





**శేరిలింగంపల్లి,మే 22 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి జోన్ జోనల్ కమిషనర్ నారాయన్ అమిత్ ఐఏఎస్ అదనపు కమిషనర్ సుభద్రదేవి శేరిలింగంపల్లి జోన్ ఫుడ్ సేఫ్టీ అధికారుల సమన్వయంతో,ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ చట్టం, 2006 నిబంధనల ప్రకారం వీధి ఆహార విక్రేతల కోసం ఫుడ్ సేఫ్టీ ట్రైనింగ్ సర్టిఫికేషన్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమం ద్వారా ఆహార భద్రత, పరిశుభ్రత, సురక్షిత ఆహార నిర్వహణ పద్ధతులపై వీధి ఆహార విక్రేతల్లో అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో మొత్తం 110 మంది విక్రేతలు పాల్గొని ఫుడ్ సేఫ్టీ సూపర్వైజర్ కోర్సును విజయవంతంగా పూర్తి చేశారు.పాల్గొన్న వారికి హైజీన్ కిట్లు పంపిణీ చేయబడినవి. సురక్షితమైన మరియు ఆరోగ్యకరమైన ఆహార పద్ధతులను ప్రోత్సహించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నెస్లే ఇండియా మరియు నేషనల్ అసోసియేషన్ ఆఫ్ స్ట్రీట్ వెండర్స్ ఆఫ్ ఇండియా సహకారంతో నిర్వహించారు.

## బేటి బచావో- బేటి పడవో నినాదంతో యువకుడి దేశవ్యాప్త బైక్ యాత్ర

– జెండా ఊపి యాత్రను ప్రారంభించిన సిఐ సత్యనారాయణ




**మేడ్చల్, మే 22 (ప్రజాజ్యోతి):** బేటి బచావో– బేటి పడవో అనే నినాదంతో హైదరాబాద్ మేడ్చల్ ప్రాంతానికి చెందిన యువకుడు దేశ వ్యాప్త బైక్ యాత్రకు శ్రీకారం చుట్టారు. మేడ్చల్ కు చెందిన యువకుడు డి.విష్ణువర్ధన్ మేడ్చల్ లోని నాగప్పా మోటార్స్ సౌజన్యంతో సుజికి యాక్సిస్ 125 స్కూటీపై యాత్రకు శ్రీకారం చుట్టగా ముఖ్య అతిథిగా మేడ్చల్ ఇన్స్పెక్టర్ సత్యనారయణ మేడ్చల్ లో యువకుడి యాత్రను శుక్రవారం నాగప్పాతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. యువకులు దేశం కోసం, బాలికల కోసం ఇలాంటి యాత్రలు చేసి అవగాహన కలిపించేందుకు యాత్ర చేయడం అభినంధనీయమని సిఐ సత్యనారాయణ అన్నారు. బైక్ యాత్రను మేడ్చల్ నుండి సియాచిన్, సియాచిన్ నుండి కశ్మీర్, కశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు నిర్వహిస్తున్నట్లు యాత్ర స్పాన్సర్ నాగప్ప తెలిపారు. 18 రోజులు 7వేల కిలోమీటర్ల దూరం యాత్ర నిర్వహిస్తున్నట్లు విష్ణువర్ధన్ చెప్పారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ కు చెందిన పలువురు యువకులతో పాటు వివిధ పార్టీలకు చెందిన నాయకులు నర్సింగ రావు గౌడ్, వెంకటేష్ గౌడ్, రమణారెడ్డి లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పాపిరెడ్డి నగర్ ను అభివృద్ధిపరిచేందుకు అహర్నిశలు కృషి

– పాపిరెడ్డి నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఊట్ల చంద్రారెడ్డి



**కట్ పల్లి, మే 22 (ప్రజా జ్యోతి) :** పాపిరెడ్డి నగర్ కాలనీ ని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచి సమస్యలు లేకుండా తీర్చిదిద్దే దిశగా చర్యలు తీసుకుంటున్నామని కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఊట్ల చంద్రారెడ్డి అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, వెంకటేశ్వర నగర్ డివిజన్ పాపిరెడ్డి నగర్ లోని రోడ్ నెంబర్ 20సి లో అస్తవ్యస్తంగా ఉన్న రోడ్ల ను పాపిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఉట్ల చంద్రారెడ్డి స్థానిక ఎమ్మెల్యే అరికపూడి గాంధీ ఆదేశాలతో జిహెచ్ఎంసి అధికారులు సహాకారం తో రోడ్ల మరమ్మతులను శుక్రవారం చేయించారు. త్వరలోనే స్కూల్స్ రి ఓపెన్ కావడం జరుగుతుందని, విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా, వర్షా కాలం వస్తున్నందున గుంతలల్లో నీరు నీలిచి దోమలు చేరడం వలన డెంగ్యూ జ్వరాల బారిన పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఊట్ల చంద్రారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఆర్. భగవంతరెడ్డి, లక్ష్మణ్, అరుణ, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నాలా పనులను పరిశీలించిన బిజెపి నాయకులు

– నాలా పనుల వల్ల కాలనీ ప్రజలకు ఎటువంటి ఉపయోగం లేదు గుండె గణేష్ ముదిరాజ్





**శేరిలింగంపల్లి,మే 22 (ప్రజాజ్యోతి):** మియాపూర్ డివిజన్ పరిధిలోని వీడియో కాలనీలో ప్రజలకు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా,స్థానికుల అభిప్రాయాలను పూర్తిగా పక్కనపెట్టి నాలా పనుల పేరుతో భారీ గుంతలు తవ్వడాన్ని భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండించింది. కమిషన్ల కోసం చేపడుతున్న ఈ పనుల వల్ల కాలనీ ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.భారతీయ జనతా పార్టీ నాయకత్వం రవికుమార్ యాదవ్ ఆదేశాల మేరకు బీజేపీ నాయకులు, కార్యకర్తలు స్థానిక కాలనీ వాసులతో కలిసి వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు.ఈ సందర్భంగా మియాపూర్ డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో,బీజేపీ సీనియర్ నాయకులు సమ్మెట ప్రసాద్ తో కలిసి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించారు. నాలా పనుల వల్ల కాలనీ ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదని, ప్రజలకు ఇబ్బందులు ప్రమాదాలు మాత్రమే ఎదురవుతున్నాయని నాయకులు అధికారులను నిలదీశారు.ప్రజల అభిప్రాయాలను తీసుకోకుండా,సరైన భద్రతా చర్యలు పాటించకుండా పనులు చేపట్టడం పూర్తిగా నిర్లక్ష్యపూరిత చర్య అని మండిపడ్డారు. ఈ సమస్యను త్వరలోనే భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లనున్నట్లు రవికుమార్ యాదవ్ తెలిపారు. ప్రజల అభిప్రాయాలను గౌరవించిన తర్వాతే పనులపై నిర్ణయం తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.అధికారులతో జరిగిన చర్చల అనంతరం నాలా పనులను తాత్కాలికంగా నిలిపివేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్‌కు చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నేటి నుంచే పిజెటిఎయులో నాణ్యమైన విత్తనాల విక్రయాలు మొదలు

– పిజెటిఎయు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్డాస్ జానయ్య

– పిజెటిఎయులో 23 నుండి 30వ తేదీవరకు విత్తన వారోత్సవాలు



**రాజేంద్రనగర్, మే 22 (ప్రజా జ్యోతి)** నేటి నుంచే పిజెటిఎయులో నాణ్యమైన విత్తనాల విక్రయాలు మొదలు కానున్నాయని పిజెటిఎయు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్డాస్ జానయ్య పేర్కొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వివిధ పరిశోధనా కేంద్రాలు, రైతు విజ్ఞాన కేంద్రాలు మరియు కృషి విజ్ఞాన కేంద్రాలలోని క్షేత్రాలలో శాస్త్రవేత్తల ప్రత్యక్ష పర్యవేక్షణలో ఉత్పత్తి చేసిన నాణ్యమైన మూల విత్తనాన్ని విశ్వవిద్యాలయం వివిధ జిల్లాలలో ఏర్పాటు చేసిన 27 విక్రయ కేంద్రాలలో ఈ నెల 23 నుండి 30 వరకు నిర్వహించే విత్తన వారోత్సవాలలో భాగంగా సిద్ధంగా ఉంచిన సుమారు 1230 టన్నుల విత్తన విక్రయాలు నేటి నుంచి ప్రారంభమవుతాయని వర్సిటి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్డాస్ జానయ్య ఒక ప్రకటనలో తెలియచేసారు. ఈ కార్యక్రమాన్ని నేడు రాష్ట్ర వ్యవసాయ శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు, రాజేంద్రనగర్ లో లాంచనంగా ప్రారంభిస్తారు. కావున ఈ నెల 18 నుండి 23 వరకు అడ్వాన్స్ బుకింగ్ చేసుకొన్న రైతులు పట్టికలో చూపించిన ఆయా విక్రయ కేంద్రాల నుండి విత్తనాలను తీసుకెళ్ళాలని వైస్ ఛాన్సలర్ రైతులను కోరారు. అదేవిధంగా అడ్వాన్స్ బుకింగ్ చేసిన రైతులకు విత్తనాలు విక్రయించగా మిగిలిన విత్తనాన్ని ఇతర రైతులకు ఆయా కేంద్రాల వద్ద అమ్మకానికి సిద్ధంగా ఉంటాయని తెలిపారు. విత్తన కొనుగోలుకు విత్తన లభ్యతను సంబంధిత కేంద్రాల ఇన్చార్జ్ నుండి ముందస్తుగా సమాచారం తెలుసుకొని అడ్వాన్స్ బుకింగ్ చేయని రైతులు ఆయా కేంద్రాలకు కొనుగోలుకు వెళ్ళాలని సూచించారు.ప్రతి రైతు, సంబంధిత విక్రయ కేంద్రాల నుండి విత్తనం కొనుగోలు చేసేటప్పుడు విశ్వవిద్యాలయ అధికారిక రశీదుతో పాటు సంబంధిత సాంకేతిక పత్రాన్ని విధిగా ఆయా శాస్త్రవేత్తల నుండి పొందాలని కోరారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ విక్రయ కేంద్రాలలో సంయమనం పాటిస్తూ విత్తనాలు కొనుగోలు చేయాలని కోరారు.

## మాదరి భాగ్యరెడ్డివర్మ సేవలు చిరస్మరణీయం... కర్కడాకయ్య



**బాలానగర్, మే 22 (ప్రజా జ్యోతి) :**గ్రేటర్ హైదరాబాద్ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజనసంగం (ఏఐఏవైయస్ )అధ్యక్షులు కర్కనాగరాజు ఆధ్వర్యంలో హైదరాబాద్ అంబేద్కర్ మాదరి భాగ్యరెడ్డి వర్మ 138వ జయంతి ని మూసాపేట్ డివిజన్ అంబేద్కర్ నగర్ గూడ్స్ షెడ్ రోడ్ అంబేద్కర్ స్టేట్యూ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ అమరజ్యోతి అసోసియేషన్ మాజీ అధ్యక్షులు కర్కడాకయ్య ముఖ్య అతిథిగా విచ్చేసి భాగ్యరెడ్డి వర్మ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వక్తలు అయిన కర్కడాకయ్య, కర్కనాగరాజు మాట్లాడుతూ భాగ్యరెడ్డి వర్మ దళితసమాజానికి చేసిన సేవలగురించి కొనియాడారు. దళిత వైతాళికుడుగా ప్రసిద్ధి చెందిన భాగ్యరెడ్డి వర్మ మే 22, 1888న జన్మించారు. సంఘసంస్కర్త, ఆది ఆంధ్ర సభ స్థాపకుడు. 1906-1933 మధ్య హైదరాబాదు సంస్థానంలో 26 దళిత బాలికల పాఠశాలలను స్థాపించి, వారి అభ్యున్నతికి గట్టి పునాదులు వేశాడు. జగన్మిత్రమండలి, మన్యసంఘం, సంఘసంస్కార నాటకమండలి, అహింసా సమాజంలను స్థాపించి హైదరాబాదు ప్రాంతంలో సంఘసంస్కరణలకై కృషిచేశాడు. ఆదిహిందూ సర్వీసెస్ సంస్థను స్థాపించి దాని ద్వారా బాల్య వివాహాలు,దేవాదాసి,జోగిని, మాతంగి, బేసివిని, తదితర సాంఘీక మూఢచారాల పై మధ్యపానం, మూఢనమ్మకాల పై నిజాం నవాబులు, బ్రిటిష్ వారితో అలుపెరుగనిపోరాటం చేసి వాటిని రూపు మాపడంలో విజయం సాధించారు. బాలికల కోసం చాదర్ ఘాట్ లో 26 బాలికల ఉన్నతల పాఠశాలలను స్థాపించారు. వారి సేవలను గుర్తించి నిజాం ప్రభుత్వం 26 పాఠశాలల లో తెలుగు భాషను ప్రవేశపెట్టారు. లండన్ లో జరిగే రౌండ్ టేబుల్ సమావేశానికి భారత దేశం తరుపున దళితుల సమస్యల పై మాట్లాడే అర్హత బాబాసాహెబ్ అంబేద్కర్ అని ప్రకటించారు. తెలంగాణా ప్రభుత్వం వారి జీవిత చరిత్రని పాఠ్య పుస్తకాలలో చేర్చాలని, ట్యాంక్ బండ్ వద్ద కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో డాక్టర్.బి ఆర్.అంబేద్కర్ అమరజ్యోతి అసోసియేషన్ మాజీ అధ్యక్షులు కర్క రవీందర్, హెచ్ఎల్ యూనియన్ నాయకులు కుతాడి కృష్ణా,పోలేపల్లి శ్రీకాంత్, గురజాల నాగరాజ్,ఐసిడి కంటైనర్ యూనియన్ నాయకులు పాషా,జగన్, బొమ్మర్ది సతీష్,రాజానర్సింహా, మల్లికార్జున యాదవ్,కర్కమహేష్, రమేష్ పాటిల్, శివ తదితరులు పాల్గొన్నారు.

## మూడు రోజులుగా పొంగిపొర్లుతున్న డ్రైనేజీ

– పట్టించుకోని అధికారులు... స్థానికుల ఆగ్రహం



**కూకట్‌పల్లి, మే 22 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ సర్కిల్ పరిధిలోని వివేకానంద నగర్ డివిజన్ సప్తగిరి కాలనీ రోడ్ నెంబర్--2లో గత మూడు రోజులుగా డ్రైనేజీ నీరు పొంగిపొర్లుతూ స్థానిక ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోంది. రోడ్డంతా మురుగు నీటితో నిండిపోవడంతో కాలనీవాసులు దుర్వాసన, దోమల సమస్యతో ఇబ్బందులు పడుతున్నారు. ప్రధాన రహదారిపై డ్రైనేజీ నీరు చేరడంతో వాహనదారులు, పాదచారులు అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పలుమార్లు సంబంధిత అధికారులకు సమాచారం అందించినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే మున్సిపల్ అధికారులు స్పందించి డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## కేటీర్ నగర్ కి మహర్దశ

1 కోట్ల 50 లక్షల తో అభివృద్ధి పనులు ప్రారంభం

అభివృద్ధి పనులను పర్యవేక్షించిన పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్, మే22, ప్రజాజ్యోతి :** ఉప్పల్ డివిజన్ లో అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయి ఉప్పల్ నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు, అందులో భాగంగానే శుక్రవారం పరమేశ్వర్ రెడ్డి కేటీర్ నగర్ లో విస్తృతంగా పర్యటించారు. ఉప్పల్ డివిజన్ కేటీర్ నగర్ లో 1 కోటి 50 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం పనులు, కాలనీ వాసులతో కలిసి పనులు ప్రారంభించారు.ఈ కార్యక్రమం ప్రెసిడెంట్ హనుమంత్ రెడ్డి,జనార్ధన్ రెడ్డి,వైస్ ప్రెసిడెంట్ పి నరసింహ కాంతారావు, నగేష్,శేఖర్, బాలు తిక్క రెడ్డి, శ్రీనివాస్, చందు, రాధ రేణుక పద్మ శారద వెంకటమ్మ: రేష్మ రజియా, ఉపేందర్ రెడ్డి,రత్న రెడ్డి సత్తిరెడ్డి, రఘు, అలీం,సందీప్, భాస్కర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక

– జిల్లా స్థాయి సమావేశంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్, మే22, ప్రజా జ్యోతి :** మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా పరిపాలన ఆధ్వర్యంలో నిర్వహించిన 99 రోజుల "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" జిల్లా స్థాయి కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు.శామీర్‌పేట్ మండలం అంతాయిపల్లి గ్రామంలోని ఎస్.ఎన్.ఆర్. పుష్ప కన్వెన్షన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, ప్రభుత్వ ప్రాధాన్య పథకాల అమలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు.ఈ సమావేశంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, మున్సిపల్ చైర్‌పర్సన్లు, నామినేటెడ్ చైర్‌పర్సన్లు పాల్గొన్నారు. ప్రజా పాలనను మరింత సమర్థవంతంగా ప్రజలకు చేరవేయడంపై చర్చించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మనూ చౌదరి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమలలో పనిచేసే కార్మికులను కూడా రాష్ట్ర ప్రభుత్వం మోసం

- రాష్ట్ర ప్రభుత్వం పెంచిన వేతనాలు పరిశ్రమలలో పనిచేసే కార్మికులకు మాత్రమే వర్తిస్తాయి
- పరిశ్రమలలో పనిచేసే కార్మికులని మూడు జోన్లుగా ప్రకటన
- రంగారెడ్డి జిల్లా ఏఐటియుసి కార్యదర్శి,మున్సిపల్ సంఘం రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి

**రాజేంద్రనగర్, మే 22 (ప్రజా జ్యోతి)** పరిశ్రమలలో పనిచేసే కార్మికులను కూడా రాష్ట్ర ప్రభుత్వం మోసం చేసిందని రంగారెడ్డి జిల్లా ఏఐటియుసి కార్యదర్శి,మున్సిపల్ సంఘం రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురువారం రోజు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి సచివాలయంలో విలేకరుల సమావేశం పెట్టి కార్మికులకు కనీస వేతనాలు పెంచుతున్నామని ప్రకటించడం జరిగిందన్నారు.కార్మికులు అందరూ ముఖ్యంగా అర్థం చేసుకునేది ఏమనగా రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న పారిశ్రామిక వాడలోని పరిశ్రమలలో పనిచేసే కార్మికులకు మాత్రమే నిన్న రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించిన వేతనాలు వర్తిస్తాయి.రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమల కార్మికులకు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కనీస వేతనం 16 వేల రూపాయలు ప్రకటించడం జరిగింది. కనీస వేతనంలో ఈఎస్ఐ,పిఎఫ్ కట్టయి కార్మికులకు చేతికి వచ్చేది 13 వేల రూపాయలు




మాత్రమే గ్రేటర్ హైదరాబాదులో బ్రతకాలంటే కనీస వేతనం 26వేల రూపాయలు అమలు చేయాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనం 20 వేల రూపాయలు పెంచామని చెప్పుకుంటున్నదంతా డబ్బానే ఐస్కిల్డ్ కార్మికునికి మాత్రమే ఈ యొక్క వేతనం అమలవుతున్నది. మున్సిపల్ కార్పొరేషన్ అంటే హైదరాబాద్ పరిధిలో నైపుణ్యం లేని కార్మికులు( అనుస్కిల్డ్) ఒక కార్మికుని కుటుంబం బ్రతకాలంటే కనీసం వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని అన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ రంగ సంస్థలలో అంటే మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపల్, గ్రామపంచాయతీ, వాటర్ వర్క్స్, మరియు ఇతర ప్రభుత్వ సంస్థలలో పనిచేసే కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ వర్కర్స్ , పారిశుద్ధ్య కార్మికులు, ఎలక్ట్రీషన్లు, డ్రైవర్లు, కంప్యూటర్ ఆపరేటర్స్, శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్, మలేరియా డిపార్ట్మెంట్, ఏ ఇతర ప్రభుత్వ సంస్థలలో పనిచేసే కార్మికులకు మాత్రం వర్తించదని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేసే కార్మికులకు పర్మినెంట్ ఉద్యోగస్తులకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు రెండవ పిఆర్సి ప్రకటించి అమలు చేస్తుందో అప్పుడు వారికి వచ్చే మినిమం బేసిక్ వేతనం కాంట్రాక్ట్ , ఔట్ సోర్సింగ్ కార్మికులకు అమలు చేస్తారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రెండోవ పి.ఆర్.సి వెంటనే అమలు చేయాలని కార్మికులు డిమాండ్ చేశారు.

# ఘనంగా వడ్డేపల్లి నరసింహారావు 12వ వర్ధంతి వేడుకలు

- ప్రజాసేవకు జీవితాంతం అంకితభావంతో పనిచేసిన గొప్ప నాయకుడు వడ్డేపల్లి నర్సింగరావు
- బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు

**కూకట్ పల్లి, మే 22 (ప్రజా జ్యోతి) :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భూ ఖనిజాభివృద్ధి శాఖ మాజీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు స్వర్గీయ వడ్డేపల్లి నర్సింగరావు 12వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం వివేకానంద నగర్ కాలనీలోని వీఎన్ఆర్ సర్కిల్ వద్ద నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో ఆయన కుమారుడు, కూకట్‌పల్లి నియోజకవర్గ బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని స్వర్గీయ నర్సింగరావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు



అర్పించారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ స్వర్గీయ నర్సింగరావు ప్రజాసేవకు జీవితాంతం అంకితభావంతో పనిచేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుండి సేవలు అందించారని, రాజకీయాల్లో విలువలు, నిబద్ధత, ప్రజల పట్ల ప్రేమతో ప్రత్యేక గుర్తింపు పొందారని తెలిపారు. ఆయన చూపిన సేవా మార్గాన్ని ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలో ముందుకు సాగాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల స్థానిక నాయకులు, అభిమానులు, కాలనీవాసులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వర్గీయ వడ్డేపల్లి నర్సింగరావు కి ఘన నివాళులు అర్పించారు.

# ఉప్పల్ స్టేడియం దగ్గర బ్లాక్‌లో ఐపీఎల్ టికెట్ల దందా

- సీపీ సుమతి ఆదేశాలతో బ్లాక్ టికెట్లపై ఉప్పల్ పోలీసులు దృష్టి
- కాంప్లిమెంటరీ టికెట్లు విక్రయిస్తున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి

**హైదరాబాద్ మే 22 ( ప్రజా జ్యోతి ) :** హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియం దగ్గర బ్లాక్‌లో ఐపీఎల్ టికెట్ల దందా కలకలం రేపింది. బహిరంగంగానే స్టేడియం బయట తిరుగుతూ బ్లాక్‌లో ఐపీఎల్ మ్యాచ్ కాంప్లిమెంటరీ టికెట్లు విక్రయిస్తున్న నలుగురు వ్యక్తులను ఎల్బీనగర్ ఎస్ఓటీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.ప్రాథమిక విచారణ అనంతరం వారిని ఉప్పల్ పోలీసులకు అప్పగించారు. ఐపీఎల్ మ్యాచ్‌కు ఉన్న క్రేజ్‌ను ఆసరాగా చేసుకుని కొందరు అక్రమ మార్గాల్లో లాభాలు పొందేందుకు ప్రయత్నిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ నేపథ్యంలో సీపీ సుమతి ఆదేశాలతో బ్లాక్ టికెట్లపై ఉప్పల్ పోలీసులు దృష్టి సారించారు.

ఐపీఎల్ 2026లో భాగంగా నేడు హైదరాబాద్‌లోని ఉప్పల్



స్టేడియం వేదికగా సన్‌రైజర్స్ హైదరాబాద్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్లు తలపడనున్నాయి. ఎస్ఆర్‌హెచ్‌కు ఇది చివరి లీగ్ మ్యాచ్. దీంతో ఐపీఎల్ టికెట్ల కోసం అభిమానులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఇదే చివరి లీగ్ మ్యాచ్ కావడంతో సన్‌రైజర్స్ హైదరాబాద్ యాజమాన్యం కూడా ఐపీఎల్ టికెట్ల ధరలను భారీగా పెంచింది. రూ.950 టికెట్ ధరను రూ.2 వేలకు, రూ.1500 టికెట్‌ను రూ.3వేలకు, రూ.1910 టికెట్‌ను రూ.3,500కు, రూ.2,500



టికెట్ ధరను రూ.4,500కు, రూ.7 వేల టికెట్‌ను రూ.10 వేలకు, రూ.23 వేల బాక్స్ టికెట్ ధరను రూ.30 వేలకు పెంచారు. అంత ధరలు పెట్టలేక, మ్యాచ్‌ను స్టేడియంలో చూసేందుకు ప్రయత్నిస్తోన్న అభిమానులను ఆసరాగా చేసుకుని బ్లాక్‌లో టికెట్లు విక్రయిస్తున్న ముఠాను పోలీసులు గుర్తించారు. అభిమానులు టికెట్ల కొనుగోలు విషయంలో జాగ్రత్తగా ఉండాలని, అనధికార వ్యక్తుల నుంచి టికెట్లు కొనుగోలు చేయవద్దని సూచించారు.

## ఘనంగా మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జన్మదిన వేడుకలు


- శ్రీ రాజరాజేశ్వరి వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన దొడ్ల రామకృష్ణ గౌడ్



**కూకట్ పల్లి, మే 22 (ప్రజా జ్యోతి) :** ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జన్మదిన వేడుకలు మాజీ కార్పొరేటర్ కార్యాలయం వద్ద అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ శుభసందర్భంగా యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ ఎన్.టి.ఆర్ నగర్ కాలనీ లోని షిరిడి సాయిబాబా దేవాలయంలో వెంకటేష్ గౌడ్ పేరుమీద హారతి పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం డివిజన్ పరిధిలోని సాయి నగర్ (రాఘవేంద్ర నగర్) కాలనీ లోని శ్రీ రాజరాజేశ్వరి వృద్ధాశ్రమంలో యువనేత ఆధ్వర్యంలో వృద్ధులకు భోజనం అందించి అన్నదాన కార్యక్రమం నిర్వహించిన అనంతరం వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో గోపాల్, పాండుగౌడ్, చిన్నోళ్ల శ్రీనివాస్, వాసుదేవరావు, వెంకటేష్, చాణిక్య, హరీష్, కటికరవి, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## కాలభైరవ స్వామి ఆలయ నిర్మాణానికి దాతల విరాళాలు

**ఉప్పల్, మే22, ప్రజాజ్యోతి :** ఉప్పల్ బగాయతులో స్వయంభుగా వెలసిన కాలభైరవ స్వామి ఆలయంలో ఈనెల 24న శుద్ధ అష్టమి సందర్భంగా ఉదయం 6 గంటలకు పంచామృత అభిషేకము, మహా హారతి కార్యక్రమాలు ఉంటాయని ఆలయ అర్చకులు






(వెంకటరమణ) కన్నయ్య పంతులు రామకృష్ణారావు ఆలయ కమిటీ తెలియజేశారు, ఈ సందర్భంగా ఆలయ షెడ్డు నిర్మాణం కోసం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విరాళాలు ఇవ్వడం జరుగుతుంది ఇందులో భాగంగా కిరణ్ కుమార్ శైలజ వారి కూతురు ప్రజ్వలిత షెడ్డు నిర్మాణం కోసం 25,101, నగదు రూపాయలను ఆలయ కమిటీ ఇన్చార్జి పూజల ప్రభాకర్ ఉపేందర్ లకు అందజేశారు, ఈ సందర్భంగా పూజల ప్రభాకర్ ఉపేందర్ లు కిరణ్ కుమార్ శైలజ దంపతులను శాలువాతో సన్మానించి స్వామి వారి చిత్రపటాన్ని వారికి అందజేశారు, అలాగే వెంకటేశ్వర్లు, జయంతి, వారి కూతురు లక్ష్మీ ప్రియ, ఆలయ సన్నిధానంలో పూజలకు, అభిషేకము, ప్రసాద వితరణ, కొరకు గ్లాసులు,డిష్ లు,బేసిన్లు, స్పూన్లు, తదితర సామాగ్రిని ఆలయ అర్చకులు రామకృష్ణారావు,ఆలయ కమిటీ కి అందజేశారు, వెంకటేశ్వర్లు జయంతి దంపతులకు ఆలయ అర్చకులు రామకృష్ణారావు షామీర్పేట వినోద్ రెడ్డి శాలువాతో సన్మానం చేసి వారికి వారి కుటుంబ సభ్యులకు స్వామివారి అనుగ్రహం ఎల్లప్పుడూ కలిగి ఉండాలని స్వామివారిని ప్రార్థిస్తున్నాం అని అన్నారు,

## జీనోమ్ వ్యాలీ లైఫ్ సైన్సెస్ కేంద్రంలో అగ్నిప్రమాదం

- సీఆర్ఓ పరిశోధన కార్యకలాపాలకు అంతరాయం

**హైదరాబాద్, మే 22 (ప్రజా జ్యోతి) :** దేశంలోని ప్రముఖ బయోటెక్, పరిశోధన కేంద్రాలలో ఒకటైన హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీలో ఉన్న ఒక లైఫ్ సైన్సెస్ కేంద్రంలో అగ్నిప్రమాదం జరిగింది. ఈ కేంద్రాన్ని గ్లోబల్ ఫండ్ యాక్టిస్, బ్రిటిష్ ఇంటర్నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్(బీఐఐ) యాజమాన్యంలోని లైఫ్ సైన్సెస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్లాట్‌ఫామ్ అయిన ఆర్ఎక్స్



ప్రొపెల్లెంట్ నిర్వహిస్తోంది. ప్రాథమిక అంచనాల ప్రకారం, కేంద్రంలోని భద్రతా లోపం కారణంగానే ఈ అగ్నిప్రమాదం జరిగినట్లు భావిస్తున్నారు. ఈ ఘటన వల్ల, భవనంలో పనిచేస్తున్న గ్లోబల్ కాంట్రాక్ట్ రీసెర్చ్ ఆర్గనైజేషన్(సీఆర్ఓ) ప్రాంగణానికి భారీగా భౌతిక, నిర్మాణ నష్టం వాటిల్లింది. ప్రభావితమైన ప్రయోగశాలలు మరియు పరిశోధన వాతావరణాలు ఔషధ ఆవిష్కరణ, క్లినికల్ పరిశోధన కార్యకలాపాలలో కీలక పాత్ర పోషిస్తాయి. ఫలితంగా, ఈ ఘటన సీఆర్ఓ చేపట్టిన కొనసాగుతున్న పరిశోధన కార్యక్రమాలు, ప్రాజెక్ట్ కాలపరిమితులు, క్లయింట్లకు అందించాల్సిన పనులలో గణనీయమైన అంతరాయాలకు దారితీసింది. ఈ ఘటనకు గల కచ్చితమైన కారణాన్ని నిర్ధారించడానికి, నష్టం యొక్క పూర్తి స్థాయిని అంచనా వేయడానికి ప్రస్తుతం తదుపరి దర్యాప్తు జరుగుతోంది.

## స్వచ్ఛ చేవెళ్ల.. మన బాధ్యత"

- ప్రజల సహకారంతోనే స్వచ్ఛ చేవెళ్ల సాధ్యం
- మున్సిపల్ చైర్మన్ దేవర సమత వెంకట్ రెడ్డి

**చేవెళ్ల మే 22(ప్రజా జ్యోతి):** మన ఊరు పరిశుభ్రంగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ప్రజల సహకారం ఉంటేనే స్వచ్ఛ చేవెళ్ల లక్ష్యం సాధ్యమవుతుంది" అని మున్సిపల్ చైర్మన్ దేవర సమత వెంకట్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక' 90



రోజుల కార్యాచరణలో భాగంగా గురువారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ సమత వెంకట్ రెడ్డి, కమిషనర్ బి. యాదగిరి, కౌన్సిలర్లు, అధికారులు స్వయంగా చీపుర్లు పట్టి రోడ్లను శుభ్రం చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన వీధులు, బహిరంగ ప్రదేశాలు, అంగడి బజార్--సంత ప్రాంతాల్లో పేరుకుపోయిన చెత్తచెదారాన్ని తొలగించి పరిశుభ్రత చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. ప్రతి వీధి, ప్రతి వార్డు పరిశుభ్రంగా ఉండేలా ప్రత్యేక చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా ప్రజలు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. స్వచ్ఛ చేవెళ్ల నిర్మాణంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, కౌన్సిలర్లు, శైలజ ఆగి రెడ్డి, మంగలి కళ్యాణి యాదగిరి, తాళ్లపల్లి నర్సింలు, మద్దెల శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మంగలి యాదగిరి, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్,స్థానిక నాయకులు, మున్సిపల్ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, ప్రజలు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరు కొత్త పెన్షన్లకు దరఖాస్తు చేసుకోవాలి

--సుల్తాన్ పల్లి సర్పంచ్ ఎల్గని ప్రభాకర్ గౌడ్

**రాజేంద్రనగర్, మే 22 (ప్రజా జ్యోతి)** అర్హులైన ప్రతి ఒక్కరు కొత్త పెన్షన్లకు దరఖాస్తు చేసుకోవాలని సుల్తాన్ పల్లి సర్పంచ్ ఎల్గని ప్రభాకర్ గౌడ్ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం జూన్ రెండవ తేదీ నుండి కొత్త పెన్షన్లు మంజూరు చేస్తుందని ప్రకటించడంతో శుక్రవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం సుల్తాన్ పల్లి గ్రామ సర్పంచ్ ఎలగంటి ప్రభాకర్ గ్రామంలో ఉన్న ప్రతి ఒక్క అర్హులు అయిన వారు కొత్త పెన్షన్ కొరకు గ్రామం లోని గ్రామపంచాయతీకి వచ్చి తమ పింఛన్ ఫారం, ఆధార్




కార్డు జిరాక్స్, కులం, ఆదాయం సర్టిఫికెట్, బ్యాంక్ అకౌంట్ బుక్ జిరాక్స్, పాస్ ఫోటో తీసుకువచ్చి గ్రామపంచాయతీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## పర్మిషన్ లేని స్కూళ్లలో అడ్మిషన్లు చేయొద్దు

- పీడీఎస్‌యూ నాయకుడు ఖానాపురం రాజేష్

**చేవెళ్ల మే 22(ప్రజా జ్యోతి):** విద్యార్థుల తల్లిదండ్రులు వచ్చే 2026--27 విద్యాసంవత్సరానికి పిల్లలను ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పించే ముందు ఆయా స్కూళ్లకు ప్రభుత్వ అనుమతి ఉందా లేదా తల్లిదండ్రులు నిర్ధారించుకోవాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఖానాపురం రాజేష్ సూచించారు. స్కూల్ యాజమాన్యాలను పర్మిషన్ లెటర్ చూపించాలని అడగాలని, అలాగే స్కూల్ బస్సులకు పర్మిట్, డ్రైవర్లకు చెల్లుబాటు అయ్యే లైసెన్స్ ఉన్నాయా లేదా పరిశీలించాలని కోరారు. అనుమతులు



లేకుండా బస్సులు నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, అలాంటి సందర్భాల్లో చిన్నారుల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. 2009 విద్యాహక్కు చట్టం ప్రకారం పాఠశాలల్లో అవసరమైన మౌలిక వసతులు ఉన్నాయా లేదా చూసి అడ్మిషన్లు చేయాలని తెలిపారు. కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలు నర్సరీ స్థాయి చిన్నారుల నుంచే అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యను వ్యాపారంగా మార్చాయని విమర్శించారు. రూ.40 వేల నుంచి రూ.60 వేల వరకు ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. వివిధ పేర్లతో అదనపు ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అడ్మిషన్ సమయంలో చెల్లించే ప్రతి ఫీజుకు తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. "సీబీఎస్ఈ", "ఇంటర్నేషనల్ స్కూల్" పేర్లతో అధిక ఫీజులు వసూలు చేస్తున్న కొన్ని విద్యాసంస్థలు జిల్లాలో పర్మిషన్ లేకుండానే ఆన్‌లైన్ అడ్మిషన్లు చేపడుతున్నాయని పేర్కొన్నారు. పిల్లల భద్రత, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని ఖానాపురం రాజేష్ కోరారు.

## శంకరన్నకు కృతజ్ఞతలు

**కొత్తూరు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్**



**కొత్తూర్ మే 22 (ప్రజా జ్యోతి):** సిద్ధాపూర్ పరిసర ప్రాంతాల్లో డంపింగ్ యార్డ్ రాకుండా చూస్తానని హామీ ఇచ్చిన షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు కొత్తూరు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,ఎస్ బీ పల్లి మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఎకోటౌన్ ప్రతిపాదనతో ఆందోళన చెందుతున్న వివిధ గ్రామాల ప్రజలు ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం సమర్పించగా, ఆయన సానుకూలంగా స్పందించడంపై ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా, స్థానికుల భయాలను పోగొడుతూ 'శంకరన్న' ఇచ్చిన హామీ ఈ ప్రాంత ప్రజలకు పెద్ద ఊరటనిచ్చిందని కొనియాడారు. నిరంతరం ప్రజా పక్షాన నిలిచే ఎమ్మెల్యే శంకర్ నాయకత్వంలో నియోజకవర్గం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని అంబటి ప్రభాకర్ ధీమా వ్యక్తం చేశారు.

## మన్నె కృష్ణాంక్ నియామకంపై హర్షం వ్యక్తం చేసిన జక్కుల మహేశ్వర్ రెడ్డి



**బోయిన్ పల్లి, మే 22.(ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమ ఇన్‌చార్జ్‌గా నియమితులైన మన్నె కృష్ణాంక్‌ను జేఎంఆర్ మర్యాదపూర్వకంగా కలుసుకుని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్ రాజకీయ ప్రస్థానంలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేయాలని సూచిస్తూ, సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## శంషాబాద్ విమానాశ్రయంలో 3.52 కోట్ల హైడ్రోపోనిక్ గంజాయి సీజ్

**- బ్యాంకాక్ నుండి వచ్చిన ప్రయాణికులు అరెస్ట్**

**-ప్రయాణికుడి నుండి 3.52 కోట్ల విలువ చేసే 10.50 కిలోల హైడ్రోపోనిక్ గంజాయి స్వాధీనం**

**- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న కస్టమ్స్ అధికారులు**

రాజేంద్రనగర్, మే 22 (ప్రజా జ్యోతి) గుట్టు చప్పుడు కాకుండా విదేశాల నుండి అక్రమంగా హైడ్రోపోనిక్ గంజాయి అక్రమ రవాణా చేస్తూ కస్టమ్స్ అధికారులకు పట్టుబడ్డ ఘటన శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో చోటుచేసుకుంది.

కస్టమ్స్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం తెల్లవారు జామున బ్యాంకాక్ నుండి వచ్చిన ఇండిగో (6జు-1068) విమానంలోని ప్రయాణికులను శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో కస్టమ్స్ అధికారులు తనిఖీ నిర్వహిస్తుండగా ఓ ప్రయాణికుడి పై అనుమానం వచ్చి అతని లగేజ్ బ్యాగును క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించి స్కానింగ్ చేయడంతో అందులో మత్తు పదార్థాలు ఉన్నట్లు కస్టమ్స్ అధికారులు గుర్తించారు. ప్రయాణికుడిని అదుపులోకి తీసుకొని విచారించగా అతని లగేజీ బ్యాగ్ నుండి 10.50 కిలోల హైడ్రోపోనిక్ గాంజాయిని కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు ప్రయాణికుల నుంచి స్వాధీనం చేసుకున్న 10.50 హైడ్రోపోనిక్ గంజాయి బహిరంగ మార్కెట్లో దాని విలువ 3.52 కోట్లు ఉంటుందని అంచనా వేశారు. ప్రయాణికున్ని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సురంగల్ గ్రామంలో ఆధార్ సేవల శిబిరం ప్రజలకు అందుబాటులో అన్ని సేవలు

**- కౌన్సిలర్ కర్రోళ్ల శ్రీధర్ చొరవతో గ్రామంలోనే ఆధార్ నమోదు, అడ్రస్ మార్పులు**




**మొయినాబాద్,మే 22(ప్రజా జ్యోతి):** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డు సురంగల్ గ్రామంలో కౌన్సిలర్ కర్రోళ్ల శ్రీధర్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఆధార్ డ్రైవ్‌ను శుక్రవారం నిర్వహించారు. గ్రామ ప్రజలు ఆధార్ సేవల కోసం పట్టణాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా గ్రామంలోనే అన్ని సేవలు అందించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు ఆధార్ కేంద్రాలకు వెళ్లేందుకు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ డ్రైవ్ ఏర్పాటు చేశారు. గ్రామాల్లో రవాణా సౌకర్యం తక్కువగా ఉండటం వల్ల ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. చిన్నారులను తీసుకుని దూర ప్రాంతాలకు వెళ్లడం కష్టంగా మారడంతో పాటు వృద్ధులు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యలను గుర్తించిన కౌన్సిలర్ కర్రోళ్ల శ్రీధర్ ఆధార్ సెంటర్ నిర్వాహకులతో చర్చించి గ్రామంలోనే ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేయించారు. ఈ డ్రైవ్‌లో భాగంగా ఆధార్ అడ్రస్ మార్పులు, ఇంటి నంబర్లు మరియు వీధి పేర్ల సవరణలు చేపట్టారు. గతంలో ఆంధ్రప్రదేశ్ అడ్రస్‌తో ఉన్న ఆధార్ కార్డులను తెలంగాణ అడ్రస్‌లకు మార్చే అవకాశం కల్పించారు. అదేవిధంగా నూతనంగా జన్మించిన చిన్నారులకు కొత్త ఆధార్ నమోదు ప్రక్రియను నిర్వహించారు. గ్రామ ప్రజలు భారీగా పాల్గొని సేవలను వినియోగించుకున్నారు. కార్యక్రమంపై స్థానికులు కౌన్సిలర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# ముఖ్య మంత్రి ప్రకటించిన వేతనాల పెంపులో శాస్త్రీయత లేదు

**- పెరిగిన ధరలకు అణుగుణంగా కనీస వేతనాలు పెంచాలి**

**- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్. రాజు**



**కొత్తూర్ మే 22 (ప్రజా జ్యోతి):** రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రెవంత్రెడ్డి గారు ఈ రోజు సచివాలయంలో ప్రెస్మీట్ పెట్టి కార్మిక శాఖ పరిధిలోని షెడ్యుల్డ్ ఎంప్లామెంట్స్ కనీస వేతనాల పెంపుదలను ప్రకటించారు. సుమారు 14 సం॥ల తరువాత రాష్ట్రంలో కనీస వేతనాలు సవరించడం ఆహ్వానించదగ్గ పరిణామం. 26 జూన్ 2 నుండి సవరించిన వేతనాలు అమలు చేస్తామని ప్రకటించారు. కోటి 11 లక్షల మంది కార్మికులకు ప్రయోజనం కల్గుతుందని చెప్పారు. ప్రకటించిన వేతనాలు పెరిగిన ధరలకు, అణుగుణంగా కార్మికులు, కార్మిక సంఘాల చేసిన డిమాండ్ను పట్టించుకోకపోవడం తీవ్ర అసంతృప్తిని కల్గిస్తుంది. ముఖ్యమంత్రి గారు వేతనాల పెంపుదల కోసం క్యాబినెట్ సబ్ కమిటీ వేశామని, దేశానికే ఆదర్శవంతంగా ఉండేలా శాస్త్రీయ పద్ధతిలో కనీస వేతనాల పెంపుదల చేస్తామని ప్రకటించారు. ఆచరణలో చూస్తే ముఖ్యమంత్రి ప్రకటించిన వేతనాల పెంపుదలలో శాస్త్రీయత లోపించింది. ఆశాస్త్రీయమైన పద్ధతిలో వేతానాలను ప్రకటించారు. పెరిగి ధరలకు కనీస వేతనాలు పెంచాలని సిఐటియు తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది.

కనీస వేతనాలను రాష్ట్రంలో 3 జోన్నుగా విభజించారు. మున్సిపల్ కార్పొరేషన్స్, మున్సిపాల్టీలు, గ్రామీణ ప్రాంతాలుగా విభజించి వేతనాలు వేరువేరుగా ప్రకటించడాన్ని సిఐటియు తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. అలాగే వేతనాలను 4 క్యాటగిరీలు విభజించి అన్ని రంగాలలో ఒకేరితిలో వేతనాలు పెంచడం వల్ల గతంలో ఎంప్లాయిమెంట్స్ వివిధ రకాల పనులకు వివిధ రకాలుగా ఉన్న పద్ధతి లేకుండాపోతుంది. దీని వల్ల నష్టం జరుగుతుంది. కనీస వేతనాల పెంపుదల సందర్భంగా కరువుభత్యం గురించి ప్రస్తావించకపోవడంతో కార్మికులు ఆందోళన చెందుతున్నారు.

పెరిగిన వేతనాలు కూడా 4 క్యాటగిరీలో అన్స్కిల్డ్ వర్కర్కు రూ.16,000/-, సెమిస్కిల్డ్ వర్కర్కు రూ.17,000/-, స్కిల్డ్ వర్కర్కు రూ.18,500/-, హైస్కిల్డ్ వర్క్కు రూ.20,000/-లు పెంచినట్లుగా ముఖ్యమంత్రి ప్రకటించారు. ఇందులో ఒక్క అన్స్కల్డ్ వర??కర్కు తప్ప మిగితా వారికి బేసిక్ కరువుభత్యం కలుపుకొని ఇప్పటికే వస్తున్న జీతానికి పెరిగిన దానికి పెద్ద తేడా లేదు. అవి కూడా జూన్1 కార్పొరేషన్లను ప్రకటించినట్లుగా చెబుతున్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో ఇంకా తగ్గే పరిస్థితి ఉంది.

ఉ: కాంట్రాక్టు లేబర్ జీవోనెం 11 ప్రకారం ఇప్పటికే రాష్ట్రంలో రూ.13,098 నుండి 23683 వరకు వేతనాలు పొందుతున్నారు. మరి ప్రభుత్వం పెంచింది పెద్దగా ఏమి లేదు. ప్రస్తుతం అమలులో ఉన్న జీవో నెం 4 తో పోలిస్తే కూడా కొన్ని క్యాటగిరీలలో స్వల్ప పెరుగుదలగాను, కొన్ని క్యాటగిరీలో ప్రస్తుతం పొందుతున్న వేతనం కంటే తగ్గింది. జీవో నెం 4లో స్కిల్డ్ కార్మికుడికి వేతనం రూ.19,572/-లు వుండగా ముఖ్యమంత్రి గారు ప్రకటించిన వేతనం రూ. 18,500/-లు మాత్రమే. గతంతో పోలిస్తే రూ. 1072/- లు తగ్గింది. దీంతో పాటు బిఆర్ఎస్ ఆధికారంలో వుండగా కనీస వేతనాల సలహామండలి బోర్డు అన్స్కిల్డ్ కార్మికుడికి కనీస వేతనం రూ.18,009/-లు, కరువుభత్యాన్ని ఒకొక్క ఫాయింటికి రూ.12/-లు సిఫార్సులు చేశారు. దీంతో పాటు 2021 జూన్ 25న అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం 5 జీవోలను జారీ చేసింది. వాటికి నేటి కాంగ్రెస్ ప్రభుత్వం గెజిట్ కూడా విడుదల చేయలేదు. ఇప్పటి వరకు అనుసరించాల్సిన ఏ ప్రామాణీకాన్ని కూడా పరిగణలోకి తీసుకోలేదు. కార్మిక సంఘాలు, కనీస వేతనాల సలహామండలి సిపార్సులను పరిగణలోకి తీసుకోకుండా మంత్రివర్గ ఉపసంఘం పేరిట కనీస వేతనాలు ప్రకటించారు. ప్రభుత్వం కనీస వేతనం రూ. 26,000/-లుగా నిర్ణయించాలని డిమాండ్ చేస్తున్నాం.

పెరిగిన ధరలు, 1948 కనీస వేతనాల చట్టం, డాక్టర్ ఆక్ట్రాయి ఫార్ములా, సుప్రీంకోర్టు తీర్పులకు అనుగుణంగా వేతనాలు పెంచలేదు. శాస్త్రీయంగా లెక్కిస్తే రూ.32,000/-లు వస్తుంది. అయినప్పటికినీ కార్మిక సంఘాలు కనీస వేతనం రూ.26 వేలు ఉండాలని డిమాండ్ చేస్తున్నాయి. కార్మిక సంఘాల డిమాండ్లను పరిగణలోకి తీసుకొని ముఖ్యమంత్రి ప్రకటించిన కనీస వేతనాలను సవరించాలని డిమాండ్ చేస్తున్నాం.

# రాజేంద్రనగర్ నియోజకవర్గం అక్రమార్కులకు అడ్డాగా మారింది

**- 1000 కోట్ల వాటాలో ఉన్నది ఎవరు**

**- సీఎం పేరు చెప్పుకుని తిరిగే వ్యక్తి ఎనక ఉన్నది ఎవరు**

**- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ స్పందించకపోవడం పై పలు అనుమానాలు**

**- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి**




**రాజేంద్రనగర్, మే 22 (ప్రజా జ్యోతి)** రాజేంద్రనగర్ నియోజకవర్గం అక్రమార్కులకు అడ్డాగా మారిందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

శంషాబాద్ మండలం పెద్ద షాపూర్ గ్రామంలో 1000 కోట్ల ప్రభుత్వ భూమి కబ్జాకు సంబంధించి శుక్రవారం రంగరెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం కాటేదాన్ లోని బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు.

రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండలం పెద్ద షాపూర్ గ్రామంలో రూ.1000 కోట్ల విలువైన ప్రభుత్వ భూమి అడ్డగోలుగా చేతులు మారిపోతుంటే స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఏం చేస్తున్నారని ప్రశ్నించారు.ఆయనకు తెలియకుండానే ఈ వ్యవహారం నడిచిందా? లేక తెలిసి కూడా నిమ్మకు నీరెత్తినట్లు కూర్చున్నరా అని అన్నారు.ఎవరో ఒక సొసైటీ వైస్ చైర్మన్ నేను సీఎంకి అత్యంత సన్నిహితుడిని. నా వెనుక పెద్దలున్నారని చెప్పుకుంటూ నియోజకవర్గంలో ఇష్టారాజ్యంగా చక్రం తిప్పుతుంటే, నాలుగు సార్లు గెలిచిన ప్రకాష్ గౌడ్ తన ఉనికిని కోల్పోయారా? ఆయన కేవలం డమ్మీ ఎమ్మెల్యేగా మిగిలిపోయారా అని అన్నారు.ఇంత పెద్ద కుంభకోణంలో స్థానిక అధికార పార్టీ ప్రజాప్రతినిధి ప్రమేయం లేకుండా తహశీల్దార్ అంత సాహసం చేయగలరా అన్నారు. ఆయనకు ఇందులో ఎంత వాటా ఉందో ప్రజలకు సమాధానం చెప్పాలని అన్నారు. శంషాబాద్ మండలంలోని సర్వే నంబర్లు 172 నుండి 180 వరకు ఉన్న వివాదాస్పద ప్రభుత్వ భూములను, అలాగే సర్వే నంబర్ 626/1 పరిధిలోని క్రిమినల్ కేసులు ఉన్న భూములను ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టడం అత్యంత దుర్మార్గం అన్నారు.ప్రభుత్వ భూమిపై నిర్ణయం తీసుకోవాలంటే కలెక్టర్ ద్వారా ప్రభుత్వ దృష్టికి వెళ్లాలి, కానీ, ఇక్కడ శంషాబాద్ తహశీల్దార్ తానే సీసీఎల్ఏ అనుకుని ఫిబ్రవరి 28న అడ్డగోలుగా ప్రోసీడింగ్స్ జారీ చేశారు.కోర్టు పేరు చెప్పి ఈ ఉత్తర్వులు ఇవ్వడం వెనుక ఉన్న అసలు సూత్రధారులు ఎవరో ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు.ఇప్పటికే 94 ఎకరాల భూమిని ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేశారు.మరో 176 ఎకరాల ప్రభుత్వ భూమిని కూడా అన్యాక్రాంతం చేయడానికి ఫైల్ సిద్ధం చేయడం చూస్తుంటే శంషాబాద్ ను దోచుకోవడానికి ఒక పెద్ద గ్యాంగ్ తయారైందని స్పష్టమవుతుంది అన్నారు.పత్రికల్లో వార్తలు వచ్చాక ప్రభుత్వ పెద్దలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు లీకులు ఇవ్వడం కాదు, తక్షణమే ఆ తహశీల్దారుపై వెంటనే క్రిమినల్ కేసులు పెట్టి, సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.ఆ వివాదాస్పద ఉత్తర్వులను రద్దు చేసి సిట్టింగ్ జడ్జితో విచారణ చేయాలి అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఇంత పెద్ద భూం కుంభకోణాలు జరుగుతున్న అడ్డుకోలేకపోయినందుకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి, డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన కల్పిస్తాం - డిజిపిని కలిసిన వైఏసీ బృందం





యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ గత పదిహేను సంవత్సరాల నుంచి రెండు తెలుగు రాష్ట్రాలలో అవినీతి నిర్మూలన కోసం వినూత్న కార్యక్రమాలతో ముందుకు సాగుతోంది. అందులో భాగంగా శుక్రవారం తెలంగాణ నూతన డిజిపిగా బాధ్యతలు స్వీకరించిన సి.వి. ఆనంద్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ నుంచి తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలలోని విద్యార్థినీ, విద్యార్థులకు అవినీతి నిర్మూలనపై అవగాహన కల్పిస్తున్నాం. అందులో భాగంగా రోజురోజుకు విచ్చలవిడిగా పెరిగిపోతున్న గంజాయి, డ్రగ్స్ నిర్మూలనలో తాము కూడా తమ వంతు బాధ్యతగా అవగాహన కల్పిస్తాం మాకు అవగాహనతో పాటు, అవకాశం ఇవ్వాలని యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ఫౌండర్ రాజేంద్ర పల్నాటి, డిజిపిని కోరారు. వారు వెంటనే స్పందించి ఇలాంటి కార్యక్రమాలకు ముందుకు రావడం మంచి పరిణామమని తెలుపుతూ డైరెక్టర్ ఈగల్ కలవాలని లెటర్ మీద రాసి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైఏసీ గ్రేటర్ అధ్యక్షుడు కొన్నె దేవేందర్, శ్రీధర్ రెడ్డి, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకోవద్దు: ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**- డంపింగ్ యార్డుకు భూమి కేటాయిస్తే రాజీనామాలకు సిద్ధం:ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**- సిద్ధాపూర్‌లో డంపింగ్ యార్డ్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ కలెక్టర్‌కు వినతిపత్రం**



**ఇబ్రహీంపట్నం మే 22 (కలెక్టరేట్) ప్రజాజ్యోతి:** కొంగరకలాన్‌లో జరిగిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' రంగారెడ్డి జిల్లా స్థాయి సమావేశం వేదికగా సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ వివాదం చర్చనీయాంశమైంది. కొత్తూరు మండలంలో ప్రతిపాదిత డంపింగ్ యార్డ్ కోసం ఎట్టి పరిస్థితుల్లోనూ భూమి కేటాయించొద్దు అని డిమాండ్ చేస్తూ కొత్తూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్లారం శేఖర్ రెడ్డి, సీనియర్ నేత, మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్ ఆధ్వర్యంలో మండల సర్పంచులు 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' రంగారెడ్డి జిల్లా స్థాయి సమావేశంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి గారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల సమక్షంలో స్థానిక ప్రజాప్రతినిధులు తమ నిరసనను గట్టిగా వినిపించారు. అధికారులు ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకోకూడదని, ప్రజల అభీష్టమే పరమావధిగా వ్యవహరించాలని స్పష్టం చేశారు.దీనికి మద్దతుగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కలెక్టర్‌తో మాట్లాడుతూ... ప్రజల ప్రయోజనాలను పణంగా పెట్టి డంపింగ్ యార్డ్ కోసం భూమి కేటాయిస్తే తామంతా రాజీనామాలకు కూడా సిద్ధపడతామని హెచ్చరించారు. సిద్ధాపూర్ పరిసర ప్రాంతాల ప్రజల ఆరోగ్య రక్షణ దృష్ట్యా ఈ ప్రతిపాదనను తక్షణమే వెనక్కి తీసుకోవాలని ప్రజాప్రతినిధులు ముక్తకంఠంతో డిమాండ్ చేశారు.

# ఐఓఎన్ డిజిటల్ సెంటర్ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి

– మృతుడి వివరాలు తెలియజేయాలని పోలీసుల విజ్ఞప్తి

**అల్వాల్, మే 22 (ప్రజా జ్యోతి):** అల్వాల్ పరిధిలోని ఐఓఎన్ డిజిటల్ సెంటర్ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, 21-05-2026 తేదీన మధ్యాహ్నం సుమారు 2 గంటల సమయంలో పట్రోల్ కార్-1లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ మోహన్ నాయక్ (గ్రాజ 2528) మరియు హోం గార్డ్ నెం.1161 పాషాకు డయల్-100 ద్వారా సమాచారం అందింది. బాటా షోరూమ్ ఎదురుగా, ఐఓఎన్ డిజిటల్ సెంటర్ సమీపంలో ఒక గుర్తుతెలియని మృతదేహం రోడ్డుపక్కన పడి ఉందని సమాచారం రావడంతో వారు వెంటనే ఘటనాస్థలికి చేరుకున్నారు. మధ్యాహ్నం సుమారు 2:30 గంటలకు అక్కడికి చేరుకున్న పోలీసులు రోడ్డుపక్కన ఒక గుర్తుతెలియని పురుషుడి మృతదేహాన్ని గుర్తించారు. ప్రాథమిక పరిశీలనలో మృతుడు సుమారు 35 నుండి 40 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన వ్యక్తిగా గుర్తించారు. అతని ఎత్తు సుమారు 5.6 అడుగులు ఉండగా, ముఖం వి-ఆకారంలో, నల్లటి జుట్టు మరియు గడ్డం ఉన్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడు తెలుపు రంగు షర్ట్ ధరించి ఉండగా, లోపల పసుపు రంగు టీ-షర్ట్, గోధుమరంగు ప్యాంట్ ధరించి ఉన్నాడు. ఎడమ చేతిపై టాటూ ఉండటంతో పాటు మెడ మరియు నడుముకు దారాలు కట్టుకున్నట్లు గుర్తించారు. ప్రాథమికంగా అతను హిందూ మతానికి చెందిన వ్యక్తిగా పోలీసులు భావిస్తున్నారు. అనంతరం మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రి మార్చురీకి తరలించి భద్రపరిచారు. మృతుడి



గుర్తింపు కోసం పోలీసులు పరిసర ప్రాంతాల్లో విచారణ చేపట్టినా ఎటువంటి సమాచారం లభించలేదు. దీంతో గుర్తుతెలియని మృతదేహంగా కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఈ వ్యక్తిని ఎవరైనా గుర్తిస్తే వెంటనే అల్వాల్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఏ. రాఘవేందర్ రెడ్డి ను సంప్రదించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. సంప్రదించవలసిన ఫోన్ నంబర్: 8712554140

# భూదేవి నగర్, ఖానాజీగూడలో గులాబీ జోష్
# బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశాలకు భారీ స్పందన

**అల్వాల్, మే 22: (ప్రజా జ్యోతి):** మల్కాజ్‌గిరి నియోజకవర్గంలోని 194 భూదేవి నగర్, 195 ఖానాజీగూడ డివిజన్‌లలో బీఆర్ఎస్ పార్టీ నిర్వహించిన విస్తృత స్థాయి సమావేశాలు గులాబీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. పార్టీ సంస్థాగత ఎన్నికల నేపథ్యంలో నిర్వహించిన ఈ సమావేశాలకు మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్యకర్తల్లో జోష్ నింపారు. సమావేశ ప్రాంగణం గులాబీ జెండాలతో కళకళలాడగా, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని పార్టీ పట్ల తమ నిబద్ధతను చాటిచెప్పారు. మాజీ ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్, మాజీ కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ గౌడ్, తోట నరేందర్ రెడ్డి, రావుల అంజయ్య, జేఏసీ వెంకన్న, ఖలీల్, అరుణ్ రావు తదితర నాయకులు పాల్గొని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ... "బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి సంస్థాగత ఎన్నికలు కీలకమైన మైలురాయి. ప్రతి డివిజన్‌లో బలమైన కమిటీలు ఏర్పాటు చేసి పార్టీని ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లాలి" అని అన్నారు.



సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఇంటింటికీ తీసుకెళ్లాలని, ప్రతి కార్యకర్త పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. SIR (Special Intensive Revision) ప్రక్రియలో అప్రమత్తంగా ఉండి ఓటర్ల హక్కులను కాపాడాలని సూచించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ మల్కాజ్‌గిరి అభివృద్ధి కోసం ప్రభుత్వంపై నిరంతరం ఒత్తిడి తీసుకువస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తున్నామని తెలిపారు. సమావేశానికి హాజరైన కార్యకర్తల అభిప్రాయాలను ఎమ్మెల్యే శ్రద్ధగా విని, పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరి సూచనలను



గౌరవిస్తామని హామీ ఇచ్చారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీని మరింత శక్తివంతంగా తీర్చిదిద్దేందుకు కార్యకర్తలంతా ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పార్టీ సభ్యత్వ రుసుములను కూడా ప్రకటించారు. సాధారణ సభ్యత్వం రూ.10/- కాగా, క్రియాశీలక సభ్యత్వం రూ.50/-గా నిర్ణయించినట్లు వెల్లడించారు. గులాబీ శ్రేణుల ఉత్సాహం, నాయకుల సందేశాలతో భూదేవి నగర్, ఖానాజీగూడ డివిజన్‌లలో నిర్వహించిన ఈ సమావేశాలు విజయవంతంగా ముగిశాయి.

# విషపూరిత ఫార్మాసిటీకి స్వస్తి చెప్పాం...







– ప్రపంచ స్థాయి ఫ్యూచర్ సిటీకి నాందీ పలికాం...
– ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి...
– సంక్షేమ పథకాల అమలు బాధ్యత అధికారులదేనన్న ఎమ్మెల్యే
– కలెక్టరేట్ లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి సమావేశం

**ఇబ్రహీంపట్నం మే 22 ప్రజాజ్యోతి:** రంగారెడ్డి జిల్లా మనుగడను దెబ్బతీసేలా గత బిఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చిన విషపూరిత ఫార్మాసిటీని రద్దు చేసి, ప్రపంచస్థాయిలో ఈ ప్రాంతాన్ని నిలబెట్టేలా ఫ్యూచర్ సిటీకి నాందీ పలికామని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయి సమావేశం శుక్రవారం కొంగరకలాన్ లోని రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో జరిగింది. ఈ సమావేశానికి శాసనమండలిలో చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, రాజేంద్రనగర్, శేరిలింగంపల్లి, చేవెళ్ల, షాద్ నగర్, కల్వకుర్తి ఎమ్మెల్యేలు ప్రకాశ్ గౌడ్, అరికెపూడి గాంధీ, యాదయ్య, ఈర్లపల్లి శంకర్, కసిరెడ్డి నారాయణరెడ్డి, కార్పొరేషన్ల ఛైర్మన్లు మల్ రెడ్డి రాంరెడ్డి, చల్లా నరసింహారెడ్డితో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు. 99రోజుల ప్రణాళికలో భాగంగా చేపట్టిన కార్యక్రమాల గురించి ఈ సందర్భంగా చర్చించారు. రైతు భరోసా, రైతు బీమా, ఇందిరమ్మ ఇళ్లు, మహాలక్ష్మి, గృహజ్యోతి, పెన్షన్లు తదితర పథకాల అమలు తీరును సమీక్షించారు. వరి పంటకి కల్పిస్తున్న బోనస్ తో 1, 464మంది రైతులకు ప్రయోజనం చేకూరినట్లు అధికారులు వివరించారు.లక్షా 5వేల 978 కొత్త రేషన్ కార్డులు అందించినట్లు తెలిపారు. రాష్ట్రాన్ని కేసీఆర్ అప్పుల పాలు చేసి తమ చేతికి ఇచ్చినా దేశంలో ఎక్కడాలేని విధంగా సంక్షేమ పథకాలను రేవంత్ రెడ్డి సర్కార్ అమలు చేస్తోందని మల్ రెడ్డి రంగారెడ్డి చెప్పారు. పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను పూర్తి స్థాయిలో ప్రజలకు అందేలా అధికారులు కృషి చేయాలని ఆయన కోరారు. అనంతరం పలువురు లబ్ధిదారులకు కలెక్టర్, ఎమ్మెల్యేలు చెక్కులు పంపిణీ చేశారు.

## హామీలు మరిచిన కాంగ్రెస్..!

– తెలంగాణకు అన్యాయం చేస్తున్న బీజేపీ
– బిఆర్ఎస్ నాయకుడు కరికే శ్రీనివాస్



**చేవెళ్ల మే 22(ప్రజా జ్యోతి):** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించిందని చేవెళ్ల బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కరికే శ్రీనివాస్ విమర్శించారు. ఎన్నికల ముందు రైతులకు రుణమాఫీ, మహిళలకు ఆర్థిక సహాయం, యువతకు ఉద్యోగాల పేరుతో భారీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇప్పుడు ప్రజలను మోసం చేస్తోందని మండిపడ్డారు. రాష్ట్రంలో రైతులు, నిరుద్యోగ యువత, సామాన్య ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ ప్రభుత్వం సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. అభివృద్ధి కంటే ప్రచారానికే అధిక ప్రాధాన్యం ఇస్తోందని విమర్శించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణ పట్ల వివక్ష చూపుతోందని ఆరోపించారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టులు, విభజన హామీల విషయంలో కేంద్రం అన్యాయం చేస్తోందన్నారు. తెలంగాణ హక్కులను కాపాడడంలో కాంగ్రెస్, బీజేపీ రెండూ విఫలమయ్యాయని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో రైతు సంక్షేమం, సాగునీటి ప్రాజెక్టులు, గ్రామీణాభివృద్ధి, మౌలిక వసతుల రంగాల్లో గణనీయమైన అభివృద్ధి జరిగిందని ప్రజలు ఇప్పటికీ గుర్తుంచుకున్నారని కరికే శ్రీనివాస్ పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం, రాష్ట్ర హక్కుల కోసం బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.

## ఏసీబీ వలలో డిప్యూటీ కలెక్టర్ వంశీ మోహన్

**శేరిలింగంపల్లి, మే 22 (ప్రజాజ్యోతి):** మేడ్చల్, రంగారెడ్డి డిప్యూటీ కలెక్టర్ ఇళ్లలో ఏసీబీ సోదాలు డిప్యూటీ కలెక్టర్ వంశీ మోహన్‌కు సంబంధించి 8 ఇళ్లలో ఏసీబీ తనిఖీలు వంశీ మోహన్‌పై ఆదాయానికి మించి ఆస్తుల కేసు నమోదు చేసిన ఏసీబీ శేరిలింగంపల్లితో పాటు ఇతర ప్రాంతాల్లో ఆర్డీవో పనిచేసిన







వంశీ మోహన్ పెద్దఎత్తున ప్రభుత్వ ఆస్తులు కొట్టేసినట్లు వంశీ మోహన్‌పై ఆరోపణలు అబ్దుల్లాపూర్ మెట్, పిగ్లీపురంలో 8 ఎకరాల భూమి కాజేసినట్లు ఆరోపణలు తన మామ పేరుపై రిజిస్ట్రేషన్ చేయించి రియల్టర్‌కు దారాదత్తం ఓ రియల్టర్ నుంచి 10 ప్లాట్లు గిఫ్ట్ డీడ్ తీసుకున్నట్లు ఏసీబీ గుర్తింపు వంశీ మోహన్‌పై రూ.వందల కోట్ల ఆస్తులు గుర్తించిన ఏసీబీ అధికారులు ఇలా ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న అధికారులు చాలామంది బయటపడతారని స్థానిక ప్రజలు అంటున్నారు. అలాగే జిహెచ్ఎంసి లో కూడా ఏసీబీ అధికారులు తనిఖీ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## పెద్ద మంగళారంలో పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించిన కౌన్సిలర్ జంగం గీత వనజాక్షి సంజీవరావు

– స్వచ్ఛమైన వార్డు లక్ష్యంగా 16వ వార్డులో ప్రత్యేక శుభ్రత చర్యలు



**మొయినాబాద్, మే 22 (ప్రజా జ్యోతి):** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద మంగళారం 16వ వార్డులో కౌన్సిలర్ జంగం గీత వనజాక్షి సంజీవరావు ఆధ్వర్యంలో పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. వార్డును పరిశుభ్రంగా ఉంచాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు కౌన్సిలర్ తెలిపారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాలు పరిశుభ్రంగా ఉండడం ఎంతో అవసరమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కాలనీల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి, డ్రైనేజీలను శుభ్రం చేయించారు. రోడ్ల పక్కన ఉన్న మురుగు మరియు చెత్తను మున్సిపల్ సిబ్బంది సహకారంతో తొలగించారు. దోమల నివారణ కోసం ప్రత్యేకంగా మందులు పిచికారీ చేయించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఇంటి చెత్తను రోడ్లపై వేయకుండా చెత్త బుట్టల్లో వేయాలని స్థానికులకు సూచించారు. కార్యక్రమంలో వార్డు ప్రజలు, మున్సిపల్ సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు. పరిశుభ్రమైన వాతావరణం కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని కౌన్సిలర్ జంగం గీత వనజాక్షి సంజీవరావు కోరారు. ఈ కార్యక్రమాన్ని వార్డ్ ఆఫీసర్ జమీల్ స్థానికులు అభినందిస్తూ వార్డులో ఇలాంటి కార్యక్రమాలు తరచుగా నిర్వహించాలని అభిప్రాయం వ్యక్తం చేశారు.

## ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతైన బీఆర్ఎస్ నాయకురాలు అమృత ఇంటిని పరామర్శించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**అల్వాల్ మే 22 (ప్రజా జ్యోతి):** అల్వాల్ సర్కిల్ పరిధిలోని వెంకటాపురం డివిజన్ ఖానాజీగూడకు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు అమృత నివాసంలో ప్రమాదవశాత్తు జరిగిన అగ్నిప్రమాదంలో ఇంటిలోని నిత్యావసర సామాగ్రి, దుస్తులు





మరియు ఇతర వస్తువులు పూర్తిగా దగ్ధమై కుటుంబం తీవ్ర నష్టాన్ని చవిచూసింది.

ఈ ఘటన విషయం తెలుసుకున్న మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. అనంతరం అమృత మరియు ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు ఎమ్మార్వో గారితో మాట్లాడి ప్రభుత్వ పరంగా సహాయ సహకారాలు అందించాలని తెలిపారు .బీఆర్ఎస్ పార్టీ మరియు తాము అమృత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. తక్షణ సహాయంగా రూ.10,000 ఆర్థిక సాయం అందజేశారు. అలాగే ప్రభుత్వం నుండి తగిన నష్టపరిహారం అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్, బీఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, జేఏసీ వెంకన్న, సురేష్, ఢిల్లీ పరమేష్, యాదగిరి తదితరులు పాల్గొని అమృత కుటుంబానికి సానుభూతి తెలిపారు.

## వృద్ధ మహిళా మెడలోంచి పుస్తెలతాడు అపహరణ

వృద్ధురాలిని మభ్యపెట్టి బురిడీ కొట్టించిన దుండగుడు
తాణా పరిధిలో తీవ్ర కలకలం రేపిన ఘటన



**యాచారం, మే 22 (ప్రజాజ్యోతి):** గుర్తు తెలియని దుండగుడు పథకం ప్రకారం ఓ వృద్ధ మహిళను మాయమాటలతో బురిడీ కొట్టించి ఆమె మెడలో నుంచి బంగారం అపహరించాడు. యాచారం తాణా పరిధిలో చోటు చేసుకున్న ఈ ఘటన తీవ్ర కలకలం రేపింది. సిఐ నందీశ్వర్ రెడ్డి వివరాల మేరకు యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలోని గాండ్లగూడలో దేవరకొండ పోచమ్మ (70) అనే వృద్ధ మహిళ రోజు మాదిరిగానే శుక్రవారం ఉదయం 8:30 కు తన ఇంటి ముంగిట్లో కూర్చుంది. ఇదే అదునుగా భావించి గుర్తు తెలియని ఓ వ్యక్తి బైక్ పై వృద్ధురాలి వద్దకు వచ్చి జనాభా లెక్కల కోసం వచ్చానని ఇంట్లో ఎవరూ లేరా అని అడుగుతూనే మాయ మాటలతో మభ్యపెట్టి వృద్ధురాలు మెడలో ఉన్న మూడున్నర తులాల బంగారు పుస్తెలతాడుతో పాటు బంగారు గుండ్లను బలవంతంగా లాక్కొని అక్కడి నుంచి బైక్ పై పరారీ అయ్యాడు. బంగారం అపహరణతో గాయమైన పోచమ్మను ఆస్పత్రికి తరలించి చికిత్స చేయించారు. బాధిత వృద్ధురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వెల్లడించారు.

## క్విజ్ పోటీలలో రెండవ స్థానంలో నిలిచిన ప్రవళిక

– అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవం
– ప్రపంచ స్థాయి ప్రభావంపై స్థానిక పాత్ర అంశంపై క్విజ్
– ప్రవళికకు సర్టిఫికెట్ ప్రధానం చేసిన బోర్డు నిర్వాహకులు




**యాచారం, మే 22 (ప్రజాజ్యోతి):** నగరంలో నిర్వహించిన క్విజ్ పోటీలలో ప్రవళిక రెండవ స్థానంలో నిలిచింది. బిర్లా మందిర్ భాస్కర ఆడిటోరియంలో శుక్రవారం క్విజ్ పోటీలు నిర్వహించారు. అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవం సందర్భంగా బిర్లా మందిర్ లో తెలంగాణ బయోడైవర్సిటీ బోర్డ్ ఆధ్వర్యంలో ప్రపంచ స్థాయి ప్రభావంపై (గ్లోబల్ ఇంపాక్ట్ ) స్థానిక పాత్ర అన్న అంశంపై క్విజ్ పోటీలు నిర్వహించారు. నందివనపర్తికి చెందిన పోలోజు ప్రవళిక ఈ పోటీలలో పాల్గొని తనదైన ప్రత్యేకతతో అత్యంత ప్రతిభను కనబరిచి రెండవ స్థానంలో నిలిచారు. కేటాయించిన అంశానికి అనుగుణంగా ప్రవళిక ప్రతిభ పాటవాలను ప్రశంసిస్తూ బోర్డు నిర్వాహకులు సర్టిఫికెట్ ప్రదానం చేశారు. భవిష్యత్తులో ప్రవళిక మరింత ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారు. గ్లోబల్ ఇంపాక్ట్ అంశంలో తాను రెండో స్థానంలో నిలబడడం సంతోషంగా ఉందని ప్రవళిక చెప్పారు.

## ఉరి వేసుకుని వ్యక్తి మృతి



**బషీరాబాద్ మే 22 ప్రజా జ్యోతి :** ఉరి వేసుకుని వ్యక్తి మృతి చెందిన సంఘటన ఎస్ఐ విఠల్ తెలిపిన వివరాల ప్రకారం పిర్యాదురాలు తలరి యశోదమ్మ భర్త ముత్యప్ప వయస్సు: 48 సం లు బషీరాబాద్ మండలం నీళ్ళపల్లి గ్రామం తాన భర్త అయిన తలారి ముత్యప్ప వయస్సు :53 సం. తేది 21 నాడు సాయంత్రం 06:00 గంటలకు మధ్యం సేవించిన మత్తులో జలాల్ పూర్ గ్రామ శీవారు లో గలా అత్కారి రేవణప్ప పొలంలో కానుగ చెట్టుకు తానా లుంగీతో ఊరి వేసుకొని చనిపోయాడు అని పిర్యాదు ఈవడం జరిగింది. మృత్యుడికి ఇద్దరు కొడుకులు ఒక కూతురు సంతానం కలరు. మృత్యుడి బార్య పిర్యాదు మెరకు కేసు నామోదు చెయ్యడం జరిగింది ఎస్ఐ తెలిపారు.

## మోత్కూర్ యువజన సంఘాలకు వాలీబాల్ స్పోర్ట్స్ కిట్స్ అందజేత





**దోమ మే 22 ( ప్రజా జ్యోతి ) :** వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యక్రమం లో ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి,జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ,జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ల చేతుల మీదుగా దోమ మండల పరిధిలోని మోత్కూర్ గ్రామ అరుణోదయ యువజన సంఘం, అంబేద్కర్ యువజన సంఘాలకు నెహ్రూ యువకేంద్ర జిల్లా యూత్ ఎన్ పవర్ మెంట్ ఇన్చార్జి ఆద్వర్యంలో వాలీబాల్ స్పోర్ట్స్ కిట్ లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో మోత్కూర్ అరుణోదయ యువజన సంఘం అధ్యక్షులు గోపాల్ గౌకు,అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ఎర్ర రమేష్ మరియు మోత్కూర్ గ్రామ సర్పంచ్ ఆనంద్ కుమార్,జిల్లా ఉద్యోగ సంఘాల అధ్యక్షులు కె రామకృష్ణ ధనేశ్వర్ మరియు మోత్కూర్ గ్రామ పంచాయతీ వార్డు మెంబర్ సంపెల్లి చెన్నయ్య,మోత్కూర్ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు బోయిని కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మా ఫోటోలే తీస్తావా

-ఓ విలేఖరని అడ్డుకున్న బంగారం దుకాణదారు

-పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేసిన విలేకరులు



**తాండూరు మే 21 ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని ఓ బంగారం దుకాణంలో బంగారం స్వచ్ఛతపై పరిశీలిస్తుండగా ఓ విలేకరి ఫోటో తీశాడు. దీనిని గమనించిన బంగారం దుకాణం దారు ఆ విలేకరిని అడ్డుకుని కొద్దిసేపు అక్కడే కూర్చో బెట్టి మా ఫోటో తీసేంత పని ఏముంది ఎందుకు తీసావ్ అంటూ బెదిరించడంతోపాటు తాండూరు పట్టణ పోలీసులకు అప్పగిస్తామంటూ బంగారం దుకాణదారులు దుకాణాలను మూసివేసి పోలీస్ స్టేషన్ కు వచ్చారు. దీంతో సీన్ పూర్తిగా మారిపోయింది. పోలీస్ స్టేషన్ కు తీసుకొచ్చిన బంగారం దుకాణం నిర్వాహకులు విలేఖరి పై ఫిర్యాదు చేయకుండానే వెనుతిరిగారు. దీంతో కొంతమంది విలేకరులు అక్కడికి చేరుకొని విలేకరిని అడ్డుకున్న బంగారం దుకాణదారుపై పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## ఐదవ రోజుకు చేరుకున్న వివోఏల సమ్మె

– మా డిమాండ్లు నెరవేర్చే వరకు సమ్మె కొనసాగిస్తాం



**బంట్వారం మే 22 (ప్రజాజ్యోతి):** బంట్వారం మండల కేంద్రంలోని ఐదవ రోజుకు చేరుకున్న వివోఏల సమ్మె శుక్రవారం వారు వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు, తమ చిరకాల కోరికలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ బంట్వారం మండలంలోని 18 మంది గ్రామ సంఘ సహాయకులు (వివోఏ) పోరుబాట పట్టారు, మా డిమాండ్లు నెరవేర్చే వరకు సమ్మెను కొనసాగిస్తామని వివోఎల మండల అధ్యక్షులు వీరేశం అన్నారు, ఈ నిరవధిక సమ్మె ఐదు రోజుల నుంచి దీక్ష చేస్తున్నామని ఇంతవరకు ఏ అధికారి స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు, తమ ప్రధాన కోరికలుగా వివోఏలకు నెలకు 26,000 వేల రూపాయలు గౌరవ వేతనం వెంటనే చెల్లించాలని, సిబ్బంది విధానాన్ని వర్తింపజేయాలని, శాఖాపరమైన అన్ని అధికారులతో పాటు కొలువు భద్రత కల్పించాలని అన్నారు, ఈ కార్యక్రమంలో వివోఏలు మచ్చేందర్, ప్రవీణ్, అశిరెడ్డి, మొల్లప్ప, మహేందర్, సునంద, లలిత, జ్యోతి, అనిత, నరేందర్, సోమ్లా, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

# సైబరాబాద్ లో ప్రజా రవాణా ను ఆదర్శవంతశీ గా మారుస్తాం: సైబరాబాద్ సీపీ డా ఎం రమేష్

– ట్రాఫిక్ కష్టాలకు టెక్' చెక్

– సైబరాబాద్‌లో స్టూడెంట్ మొబిలిటీ ప్లాన్

**శేరిలింగంపల్లి,మే 22 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని విద్యాసంస్థల్లో విద్యార్థుల రవాణా సమస్యలను పరిష్కరించడానికి, ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి మరియు భద్రతను పెంపొందించడానికి ఒక వినూత్నమైన స్టూడెంట్ మొబిలిటీ ప్లాన్ (విద్యార్థుల రవాణా ప్రణాళిక)ను రూపొందించారు. ట్రాఫిక్ రద్దీ నివారణ, నిబంధనల అమలు,విద్యార్థుల భద్రత మరియు తక్కువ ఖర్చు అనే నాలుగు ముఖ్యమైన అంశాలే లక్ష్యంగా ఈ సరికొత్త విధానాన్ని తీసుకువచ్చారు. ఇందులో భాగంగా సైబరాబాద్ పోలీస్ మరియు సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ సంయుక్తంగా 526 విద్యాసంస్థల్లోని 4.1 లక్షల మంది విద్యార్థులపై క్షేత్రస్థాయిలో నిర్వహించిన సర్వేలో విద్యార్థుల రవాణా వ్యవస్థలో ఉన్న అనేక లోపాలు వెలుగుచూశాయి. ఈ సమస్యలన్నింటికీ పరిష్కారంగా పాఠశాలలు,రవాణా ఆపరేటర్లు, తల్లిదండ్రులు మరియు పౌర అధికారులను ఒకే సమన్వయ వేదికపైకి తీసుకువచ్చేలా ఒక సాంకేతిక ప్లాట్‌ఫారమ్‌ను సిద్ధం చేశారు. ఈ సరికొత్త రవాణా విధానంపై విద్యాసంస్థలకు అవగాహన కల్పించేందుకు హైదరాబాద్‌లోని ఐఈఐ ఈఎస్‌సీఐ శతాబ్ది కన్వెన్షన్ సెంటర్‌లో సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్,ఎస్‌సీఎస్‌సీ, సంయుక్తంగా ఒక భారీ అవగాహన సదస్సును నిర్వహించాయి. సైబరాబాద్ పరిధిలోని సుమారు 500 విద్యాసంస్థలకు చెందిన 750 మందికి పైగా ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పాఠశాలలు, కళాశాలల వద్ద పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి, సురక్షితమైన ప్రయాణాన్ని అందించడానికి,అందరికీ అందుబాటులో ఉండే జవాబుదారీతనంతో కూడిన రవాణా వ్యవస్థను ఏర్పాటు చేయడానికి ఈ సదస్సు ఒక కీలక అడుగుగా నిలిచింది. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ పోలీస్ ఉన్నతాధికారులతో పాటు టీజీఆర్‌టీసీ,సీఎంసీ, ఆర్‌టీఏ, డీఈఓ, అధికారులు, విద్యాసంస్థల ప్రతినిధులు రవాణా ఆపరేటర్లు పాల్గొని, సర్వే ఫలితాలు,వాటి పరిష్కారాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సదస్సులో సైబరాబాద్ పోలీస్



కమిషనర్ మరియు ఎస్‌సీఎస్‌సీ చైర్మన్ డాక్టర్ ఎం.రమేష్, ఐపీఎస్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ, ప్రతిరోజూ పాఠశాలల సమయాల్లో రవాణా వ్యవస్థ తీవ్రమైన ఒత్తిడికి గురవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. పాఠశాలలు ముగిసే సమయంలో కేవలం 15 నిమిషాల వ్యవధిలోనే సైబరాబాద్ వ్యాప్తంగా వివిధ క్యాంపస్‌ల వెలుపల దాదాపు 2 లక్షల వాహనాలు రోడ్లపైకి వస్తున్నాయని, ఈ రద్దీ కొన్ని రోజుల్లో సైబరాబాద్ ఐటీ కారిడార్‌లో పీక్ అవర్స్‌లో ఉండే ట్రాఫిక్ కంటే ఎక్కువగా ఉంటోందని రికార్డుల ద్వారా స్పష్టమైందని తెలిపారు. ఈ ట్రాఫిక్ సమస్య కుటుంబాల దైనందిన జీవితాలపై తీవ్ర ప్రభావం చూపుతోందని, అందువల్ల దీనికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాల్సి ఉందన్నారు. సీపీ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ,తల్లిదండ్రులు తమ పిల్లలను త్వరగా దింపాలనే లేదా ఇంటికి తీసుకువెళ్లాలనే కంగారులో అసురక్షితంగా వాహనాలు నడుపుతున్నారని,దీనివల్ల కొన్ని ప్రాణాంతక ప్రమాదాలతో సహా అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. అలాగే తల్లిదండ్రుల మధ్య సరైన సమాచారం లేకపోవడం వల్ల పిల్లలు పాఠశాలల్లోనే ఉండిపోవాల్సి వస్తోందని, ఈ గందరగోళం పిల్లలను మానసిక వేదనకు గురిచేస్తోందని చెప్పారు. ఉదయం పూట ఉండే ఈ కంగారు వల్ల పిల్లలు ప్రకృతి పిలుపులను కూడా సరిగ్గా స్పందించలేక జీర్ణక్రియ సమస్యలు ఎదుర్కొంటున్నారని,దీనివల్ల కుటుంబాల్లో ప్రశాంతత లోపిస్తోందని వివరించారు. ఈ కార్యక్రమం కేవలం తాత్కాలిక ట్రాఫిక్ నియంత్రణ చర్య మాత్రమే కాదని, ఇది సైబరాబాద్‌లో సుదీర్ఘకాలం పాటు కొనసాగే పౌర రవాణా సంస్కరణ అని స్పష్టం చేశారు. ఈ సాంకేతిక ప్లాట్‌ఫారమ్ పిల్లల భద్రతకు,సాఫీగా సాగే ట్రాఫిక్ కదలికలకు సమాన ప్రాధాన్యత ఇస్తుందని హామీ ఇచ్చారు. ఈ విధానంలో పాల్గొనే అన్ని రవాణా వాహనాలు ఖచ్చితంగా నిబంధనలను పాటించాల్సి ఉంటుందని,అలాగే లాస్ట్-మైల్ కనెక్టివిటీ (చివరి మైలు ప్రయాణం) కోసం గిగ్ వర్కర్లు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలకు ఇందులో భాగస్వామ్యం కల్పిస్తామని తెలిపారు. దీనివల్ల విద్యార్థుల భద్రత మరింత మెరుగుపడటమే కాకుండా, సదరు కార్మికులకు అదనపు జీవనోపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. ప్రభుత్వ, ప్రైవేట్ రవాణా సేవలను గరిష్టంగా సద్వినియోగం చేసుకోవడం, పూల్డ్ మొబిలిటీని (వాహనాలను పంచుకోవడం) ప్రోత్సహించడం మరియు పారదర్శకమైన నిర్వహణ ప్రమాణాలను నెలకొల్పడం ద్వారా సైబరాబాద్‌ను ఒక ఆదర్శవంతమైన మోడల్‌గా మార్చడమే తమ లక్ష్యమని వివరించారు. ఈ కార్యక్రమానికి హాజరైన శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ నారాయణ అమిత్,ఐఏఎస్ మాట్లాడుతూ... విద్యార్థుల భద్రత అనేది పాఠశాల గేటుతో ముగిసిపోదని, ఒక బిడ్డ ఇల్లు వదిలి బయటకు వచ్చినప్పటి నుండి తిరిగి సురక్షితంగా ఇంటికి చేరుకునే వరకు అది కొనసాగుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం కేవలం కాగితాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో స్పష్టమైన మార్పు తెచ్చేలా సైబరాబాద్ కమిషనరేట్ ఎస్‌సీఎస్‌సీతో కలిసి సీఎంసీ శేరిలింగంపల్లి పూర్తి స్థాయిలో పనిచేస్తుందని స్పష్టం చేశారు. ఈ అవగాహన సదస్సులో కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్, ఐపీఎస్,ఉమెన్ సేఫ్టీ వింగ్ డీసీపీ సృజన కె, ఐపీఎస్; ట్రాఫిక్ డీసీపీ శేషాద్రిని రెడ్డి, ఐపీఎస్, శేరిలింగంపల్లి జెడ్సీ నారాయణ అమిత్,ఐఏఎస్, కూకట్‌పల్లి జెడ్సీ మయాంక్ సింగ్, ఐఏఎస్,టీజీఆర్‌టీసీ డిప్యూటీ రీజినల్ మేనేజర్ అపర్ణ కల్యాణి, ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా డైరెక్టర్ రామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. హాజరైన అధికారులందరూ పోలీస్ కమిషనర్ ఆలోచనలను సమర్థిస్తూ,ఈ కార్యక్రమ విజయవంతానికి తమ పూర్తి మద్దతును ప్రకటించారు.

## ఆటోకు తాడు కట్టి నిరసన

– పెట్రోల్, డీజిల్ ధరలు వెంటనే తగ్గించాలి:డా. మెతుకు ఆనంద్

**వికారాబాద్ ప్రతినిధి, మే 22(ప్రజా జ్యోతి):** పెరిగిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేస్తూ వికారాబాద్‌లో వినూత్న నిరసన కార్యక్రమం చేపట్టారు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్. ఎన్టీఆర్ చౌరస్తా నుంచి బీజేఆర్ చౌరస్తా వరకు ఆటోకు తాడు కట్టి లాగుతూ ఆయన తన నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డా. ఆనంద్ మాట్లాడుతూ, ఇంధన ధరల పెరుగుదల వల్ల సాధారణ ప్రజలపై భారీ భారం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రోజువారీ అవసరాలన్నింటిపై ధరల ప్రభావం పడుతున్న నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే స్పందించి ధరలను



తగ్గించాలని కోరారు. ముఖ్యంగా ఆటో డ్రైవర్లు, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో నాగేందర్ గౌడ్, శు



భప్రద్, రామ్ రెడ్డి తదితర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమానికి స్థానిక ప్రజల నుంచి మద్దతు లభించింది.

## ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకోవద్దు

**సిద్ధాపూర్‌లో డంపింగ్ యార్డ్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ కలెక్టర్‌కు వినతిపత్రం**

**డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు భూమి కేటాయిస్తే తామంతా రాజీనామాలకు కూడా సిద్ధపడతాం..!**

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**కొత్తూర్ మే 22 (ప్రజా జ్యోతి)** కొంగరకలాన్‌లోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' జిల్లా స్థాయి సమావేశం వేదికగా సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ వివాదం చర్చనీయాంశమైంది. కొత్తూరు మండలంలో ప్రతిపాదిత డంపింగ్ యార్డ్ కోసం ఎట్టి పరిస్థితుల్లోనూ భూమి కేటాయించొద్దు అని డిమాండ్ చేస్తూ కొత్తూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్లారం శేఖర్ రెడ్డి, సీనియర్ నేత, మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్ ఆధ్వర్యంలో మండల సర్పంచులు ఈ సమావేశంలో ప్రభుత్వ చీఫ్ విప్,ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి,జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డిలకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల సమక్షంలో స్థానిక ప్రజాప్రతినిధులు తమ నిరసనను గట్టిగా వినిపించారు. అధికారులు ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకోకూడదని, ప్రజల అభీష్టమే పరమావధిగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. దీనికి మద్దతుగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కలెక్టర్‌తో మాట్లాడుతూ... ప్రజల ప్రయోజనాలను పణంగా పెట్టి డంపింగ్ యార్డ్ కోసం భూమి కేటాయిస్తే తామంతా రాజీనామాలకు కూడా సిద్ధపడతామని హెచ్చరించారు. సిద్ధాపూర్ పరిసర ప్రాంతాల ప్రజల ఆరోగ్య రక్షణ దృష్ట్యా ఈ ప్రతిపాదనను తక్షణమే వెనక్కి తీసుకోవాలని ప్రజాప్రతినిధులు ముక్తకంఠంతో డిమాండ్ చేశారు.

## ఐదవ రోజుకు చేరుకున్న వివోఏల సమ్మె

మా డిమాండ్లు నెరవేర్చే వరకు సమ్మె కొనసాగిస్తాం



**బంట్వారం మే 22 (ప్రజాజ్యోతి):** బంట్వారం మండల కేంద్రంలోని ఐదవ రోజుకు చేరుకున్న వివోఏల సమ్మె శుక్రవారం వారు వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు, తమ చిరకాల కోరికలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ బంట్వారం మండలంలోని 18 మంది గ్రామ సంఘ సహాయకులు (వివోఏ) పోరుబాట పట్టారు, మా డిమాండ్లు నెరవేర్చే వరకు సమ్మెను కొనసాగిస్తామని వివోఎల మండల అధ్యక్షులు వీరేశం అన్నారు, ఈ నిరవధిక సమ్మె ఐదు రోజుల నుంచి దీక్ష చేస్తున్నామని ఇంతవరకు ఏ అధికారి స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు, తమ ప్రధాన కోరికలుగా వివోఏలకు నెలకు 26,000 వేల రూపాయలు గౌరవ వేతనం వెంటనే చెల్లించాలని, సిబ్బంది విధానాన్ని వర్తింపజేయాలని, శాఖాపరమైన అన్ని అధికారులతో పాటు కొలువు భద్రత కల్పించాలని అన్నారు, ఈ కార్యక్రమంలో వివోఏలు మచ్చేందర్, ప్రవీణ్, అశిరెడ్డి, మొల్లప్ప, మహేందర్, సునంద, లలిత, జ్యోతి, అనిత, నరేందర్, సోమ్లా, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## నవ్వులు పంచిన పురుష్...

హైదరాబాద్

భార్యాల చేతిలో నలిగిపోతూ, వాళ్లు పెట్టే టార్చర్ అనుభవిస్తూ భార్యా బాధితులుగా ఉన్న పాత్రలతో కథలు అల్లుతూ, పూర్తి వినోదాత్మకంగా తెరకెక్కిన సినిమాలు దాదాపుగా తెలుగులో విజయాలు సాధించాయి. ఇలాంటి కథాంశాలకు వినోదాన్ని జోడించి ఎంటర్‌టైన్ చేయగలిగితే ప్రేక్షకులు ఆదరిస్తున్నారు. ఆడాళ్ల అహంకారం, ఆడాళ్ల చేతిలో బలైపోయి, అనుమానాలు పడిన మగాళ్ల కథలు, వెతలతో ఇప్పటి వరకు వచ్చిన ప్రతి సినిమా సక్సెస్ సాధించింది. క్షేమంగా వెళ్లి లాభంగా రండి, పెళ్లాం ఊరేళితే, ఎఫ్-2 లాంటి సినిమాలు ఇందుకు ఉదాహరణలు.

గోవింద్ (పవన్ కల్యాణ్), త్రిమూర్తులు (సప్తగిరి), శీను (కసిరెడ్డి), కిస్ (వెన్నెల కిషోర్) చిన్నప్పటి నుంచి ఒకే ఊరిలో కలిసి పెరిగిన స్నేహితులు. వీరిలో కిస్‌కు తప్ప అందరికి పెళ్లి జరుగుతుంది. అయితే భార్యల చేతిలో నలిగిపోతున్న బాధితులుగా ముగ్గురు బాధపడుతుంటారు. వీళ్లంటే భార్యలకు అసలు లెక్కలేదు. నిత్యం గొడవలే. ఇక అనుకోకుండా కిస్ పెళ్లికి ముగ్గురు స్నేహితులు కుటుంబంతో కలిసి వెళతారు. అయితే అక్కడే తమ భర్తల గురించి కొన్ని వాస్తవాలు భార్యలకు తెలుస్తాయి. భర్తల నిజ స్వరూపం తెలుసుకున్న భార్యలు ఏం చేశారు? వాళ్లు చేసిన పనులతో భర్తలు ఎలాంటి ఇబ్బందులు ఫేస్ చేయాల్సి వచ్చింది? భార్యలు విడాకులు ఇవ్వాలని నిర్ణయించుకున్న తరువాత జరిగిందేమిటి? కిస్ వల్ల తెలిసిన నిజాలు ఏమిటి? వాటి వల్ల ఈ ముగ్గురి స్నేహితుల కాపురాల్లో జరిగిందేమిటి? అనేది మిగతా కథ. ప్రస్తుతం సమాజంలో భార్యా భాదితులు ఎక్కువగా ఉన్నారనే తలంపుతో దర్శకుడు రాసుకున్న కథ ఇది. అలాంటి వాళ్లు అందరూ ఈజీగా అందరూ కనెక్ట్ అయిపోతారని ఈ కథకు కాస్త వినోదాన్ని జోడించి దర్శకుడు ఈ చిత్రాన్ని తెరకెక్కించాడు. సినిమా ప్రారంభం నుంచే భార్యాభర్తల మధ్య గొడవలు, విడాకులు, కోర్టులు అంటూ ఈ కామెడీ కథను కాస్త సీరియస్‌గా మొదలుపెట్టారు. ప్రారంభంలో కాస్త బోరింగ్‌గా అనిపించిన ఫస్టాఫ్‌లో కిస్‌గా వెన్నెల కిషోర్ పాత్ర ఎంట్రీతో కథ కాస్త ఊపందుకుంది.

# రెండేళ్లలో రంగారెడ్డి జిల్లాలో అభివృద్ధి పరుగులు

-మొదటిపేజీ తరువాయి

ఫ్యూచర్ సిటీపై లేనిపోని ఆరోపణలు తగవని, రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంతో పాటు ప్రపంచం పటంలో ఫ్యూచర్ సిటీ పెట్టుబడులకు స్వర్గధామం ఉంటుందని అన్నారు. ఇలా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా పాలన రాష్ట్రాన్ని అన్ని రంగాలు ముందుకు తీసుకుపోతుందని మహేందర్ రెడ్డి స్పష్టం చేశారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి మాట్లాడుతూ... మార్చి 6న ప్రారంభమైన ప్రజాపాలన– ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన కార్యక్రమాలను, సాధించిన విజయాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయడం జరుగుతుందని తెలిపారు. 99 రోజులపాటు పది అంశాలపై ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు గ్రామ, మండల, నియోజకవర్గ మరియు జిల్లా స్థాయి సమీక్ష సమావేశాలు నిర్వహించినట్లు తెలిపారు. రెండు పడక గదుల ఇండ్లను అర్హత మేరకు లబ్ధిదారులకు లాటరీ పద్ధతిన పారదర్శకంగా కేటాయించడం జరుగుతుందని తెలిపారు. గృహజ్యోతి పథకంలో అర్హులైన లబ్ధిదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుందని, ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా స్వయం సహాయక సంఘాల సభ్యులు ఆర్థికంగా ఎదిగేందుకు వివిధ వ్యాపార రంగాలలో రుణ సదుపాయం కల్పించి ప్రోత్సహించడం జరుగుతుందని, అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందించి చౌక ధరల దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని, రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, అర్హులైన వారు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా రైతు భరోసా, రైతు బీమా పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడం జరుగుతుందని, వ్యవసాయ సాగు ఉత్పత్తులకు మద్దతు ధర నిర్ణయించి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి కొనుగోలు చేయడం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు తోడ్పాటు అందించడం జరుగుతుందని తెలిపారు. సన్న రకం వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ అదనంగా రైతులకు అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా స్థాయి సమావేశంలో జిల్లాలోని వివిధ శాఖల జిల్లా అధికారులు వారి శాఖలకు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. టియుఎఫ్ఐడిసి ఛైర్మన్ చల్లా నరసింహారెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రతి ప్రయోజనం ప్రజలకు లబ్ది చేకూరే విధంగా అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశం పెట్టి అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. రైతు కమిషన్ ఛైర్మన్ కోదండ రెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు చేరే విధంగా జిల్లాలోని అన్నీ శాఖలు సమన్వయంతో పని చేసి రంగారెడ్డి జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లాలని అన్నారు. జిల్లా స్థాయి సమావేశంలో పాల్గొన్న ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు, మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల ప్రయోజనలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించాలనే ధృడ సంకల్పంతో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేయడం జరుగుతుందని, అట్టి ప్రయోజనలు ప్రజలుకు చేరువయ్యేలా అధికారులు ప్రజాప్రతినిధులు సమిష్టిగా పని చేయాలని అన్నారు. అనంతరం వివిధ నియోజకవర్గాల శాసనసభ్యులు, ప్రజా పాలనతో అభివృద్ధి సంక్షేమం ఒక తాటిపై నడిపిస్తూ, పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తుందని మాట్లాడారు.

ఇందిరా మహిళా శక్తి సంఘాలకు బ్యాంకు రుణాల చెక్కులను అందించారు. కళ్యాణ లక్ష్మి షాదీ, ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అలాగే ట్రాన్స్ జెండర్లకు ఆర్థిక సహాయం చెక్కులను పంపిణీ చేశారు. ఈ సమావేశంలో వివిధ కార్పోరేషన్ ల ఛైర్మన్ లు మల్ రెడ్డి రాంరెడ్డి, జ్ఞానేశ్వర్, జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్లు చంద్రా రెడ్డి, కిరణ్మయి, జిల్లా అధికారులు, సర్పంచులు, ఇతర ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎలికట్టలో ఉచిత టి.బి. నిర్ధారణ శిబిరం

షాద్ నగర్,

జిల్లా వైద్యాధికారి డాక్టర్ స్వర్ణకుమారి, టి.బి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పాపారావు ఆదేశాల మేరకు చించోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఎలికట్ట గ్రామంలో శుక్రవారం ఉచిత ఛాతీ ఎక్స్–రే (టి.బి. నిర్ధారణ) శిబిరం నిర్వహించారు. ఈ క్యాంపులో మొత్తం 41 మందికి ఉచితంగా ఎక్స్–రే పరీక్షలు చేసినట్లు ఎమ్.ఎల్.హెచ్.పి. వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ తెలిపారు. ?ఈ సందర్భంగా హెల్త్ ఎడ్యుకేటర్ జె. శ్రీనివాసులు మాట్లాడుతూ.. రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం, బరువు తగ్గడం, కఫంలో రక్తం పడటం వంటివి టి.బి లక్షణాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో దీనికి ఉచితంగా మందులు లభిస్తాయని, 6 నెలల పాటు క్రమం తప్పకుండా మందులు వాడితే క్షయవ్యాధి పూర్తిగా నయమవుతుందని స్పష్టం చేశారు. గ్రామ సర్పంచ్ నవకిరణ్ణి మాట్లాడుతూ.. వైద్యులు గ్రామానికి వచ్చి ఉచిత పరీక్షలు



నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రేడియో గ్రాఫర్ జహిందర్, టి.బి సూపర్వైజర్ రవికుమార్, సెక్రటరీ తేజస్విని, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అధికారులు బాధ్యతాయుతంగా ప్రజల అర్జీలని సత్వరం పరిష్కరించి న్యాయం చేయాలి

వనపర్తి

దళారీ వ్యవస్థ అనేది సమూలంగా లేకుండా చేయాలనేదే ప్రభుత్వ లక్ష్యమని, ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజల అర్జీలపై నిర్లక్ష్యం వద్దని, వేగంగా పరిష్కరించాలని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శుక్రవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరం నందు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వనపర్తి జిల్లా స్థాయి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘా రెడ్డి, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వీరితోపాటు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ సునీత రెడ్డి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్, అదనపు ఎస్పీ రాజేష్ మీనా ఉన్నారు. కార్యక్రమానికి ముందుగా తెలంగాణ గీతాన్ని ఆలపించి, సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని చదివి వినిపించారు. అనంతరం వనపర్తి నియోజకవర్గం లో ప్రజా ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను లబ్ధి పొందుతున్న వారి వివరాలను తెలియజేసారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం గత ప్రభుత్వం అమలు చేసిన పథకాలకు తోడుగా అదనంగా మరిన్ని పథకాలను ప్రజలకు అందిస్తుందని తెలిపారు. విద్యా వైద్యంపై ప్రధాన దృష్టి సారించి, వీటికి ప్రధానంగా నిధులు కేటాయించే విధంగా ప్రభుత్వం ముందుకు వెళుతుందని తెలిపారు. ప్రజల అర్జీలను, దరఖాస్తులను వేగంగా పరిష్కరించే దిశగా అధికారులు పనిచేయాలని సూచించారు. దళారీ వ్యవస్థ అనేది సమూలంగా లేకుండా చేయాలనేదే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజల అర్జీలపై నిర్లక్ష్యం వద్దని, వాటిని వేగంగా పరిష్కరించాలని తెలిపారుఎటువంటి సమస్య లేకుండా భూభారతి కి సంబంధించి రైతుల నుంచి వచ్చే అర్జీలను శరవేగంగా పరిష్కరించాలని సూచించారు. ఇక ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి లబ్ధిదారులు పరిమితులకు లోబడి ఇండ్లను నిర్మించుకోవాలని, పరిమితికి మించి ఇండ్ల నిర్మాణం చేసుకోవడం ద్వారా తిరిగి అప్పులపాలయ్యే అవకాశం ఉంటుందని ఆ దిశగా అధికారులు పర్యవేక్షణ సాగించి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలపై ప్రతి వ్యక్తికి సరైన సమాచారం అందాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. సమైక్య రాష్ట్రంలో 65 ఏళ్లలో కేవలం రాష్ట్ర అప్పు రూ. 65 వేల కోట్లు ఉంటే, గత ప్రభుత్వం పది ఏళ్లలో 8 లక్షల కోట్ల రూపాయల అప్పు చేసిందని తెలిపారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుపై కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని వాటిని నమ్మొద్దని విజ్ఞప్తి చేశారు. యువత పక్కదారి పట్టకుండా, డ్రగ్స్ వైపు మల్లకుండా క్రీడల వైపు ప్రోత్సహించాలని సూచించారు. ?ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండున్నర ఏళ్లలో ప్రజలకు ఎన్నో మంచి కార్యక్రమాలు చేసిందని వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను చేరువ చేయడంలో బాగా పనిచేస్తున్న అధికారులకు ఎమ్మెల్యే అభినందనలు తెలియజేశారు. పాలమూరు బిడ్డ రేవంత్ రెడ్డి సీఎంగా పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత మొట్టమొదటి సంతకం మహిళా శక్తి పథకంపై చేశారని తెలిపారు. తద్వారా ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం పదివేల కోట్ల రూపాయలు మహిళా శక్తి పథకం కోసం మహిళల ప్రయాణం కోసం ఖర్చుపెట్టిందన్నారు. 200 యూనిట్ల ఉచిత కరెంటును గృహ జ్యోతి పథకం కింద ప్రభుత్వం పేదలకు అందించి పేదలకు కరెంటు కష్టాలు తీర్చిందని తెలిపారు. అదేవిధంగా గత పది సంవత్సరాలలో ఎన్నడూ ఒక రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదని, రేవంతన్న ప్రభుత్వం వచ్చిన తర్వాత వనపర్తి జిల్లాలో 73 వేల కొత్త రేషన్ కార్డులను అందించామని తెలిపారు. రైతు భరోసా పెట్టుబడి సాయం కింద గతంలో ఎకరాకు పదివేల రూపాయలు ఇస్తే, ఇప్పుడు దాన్ని ఎకరాకు 12 వేల రూపాయలకు పెంచామని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరుల్ని చేయడమే లక్ష్యంగా మహిళా సంఘాల ఆధ్వర్యంలో 15 బస్సులు కొనుగోలు చేయడం జరిగిందన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సౌకర్యాల ఏర్పాటు బాధ్యతలు మహిళలకు అప్పజెప్పడం జరిగిందన్నారు. వనపర్తి నియోజకవర్గంలో 200 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను నిర్మాణం చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో ఒక్క పూరి కూడా లేకుండా ప్రతి ఒక్కరికి పక్కా ఇల్లు ఉండాలని లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుందని, తద్వారా పేదల సొంతయింటి కల నెరవేరుస్తోందని తెలిపారు. త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా ఒకే రోజు లక్ష ఇండ్ల గృహ నిర్మాణాలతో చరిత్ర సృష్టించబోతున్నామని తెలిపారు. వనపర్తి నియోజకవర్గ వ్యాప్తంగా పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ పరిధిలో రహదారుల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. వనపర్తి లో 70 కోట్ల రూపాయలతో అందరికీ మంచినీటి సౌకర్యం అందించేందుకు పనులు జరుగుతున్నాయని తెలిపారు. 47 కోట్ల రూపాయలతో వనపర్తి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాల మరియు జూనియర్ కళాశాలల భవన నిర్మాణాలను చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లా సమాఖ్య భవన నిర్మాణానికి ఐదు కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. సరికొత్త వనపర్తి జిల్లా హాస్పిటల్ నిర్మాణం కొరకు 203 కోట్ల రూపాయలతో పనులు శరవేగంగా ముందుకు వెళ్తున్నాయని తెలిపారు. అదేవిధంగా యూనియన్ బ్యాంక్ సి ఎస్ ఆర్ నిధులతో వనపర్తి జిల్లా ఆసుపత్రిలో రెండున్నర కోట్ల రూపాయలతో సిటీ స్కాన్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అన్ని పాఠశాలలకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేసేందుకు ఎల్పిజి కనెక్షన్లను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తిచేసి, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపర్చడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు వినియోగించుకోవాలని ఆయన కోరారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ద్వారా ప్రభుత్వం ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు చేరేలా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందన్నారు. రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం విస్తృతంగా చర్యలు చేపట్టిందని, రైతు భరోసా, పంటల కొనుగోలు వంటి కార్యక్రమాల ద్వారా రైతులకు ఆర్థిక భద్రత కల్పిస్తున్నామని చెప్పారు. వనపర్తి జిల్లాలో ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతు రుణ మాఫీ పథకం ద్వారా 61,687 మంది రైతులకు రూ.491 కోట్ల లబ్ది చేకూర్చడం జరిగింది అన్నారు. రైతు భరోసా కింద 1,83,839 మంది రైతులకు రూ. 140 కోట్ల పెట్టుబడి సాయం అందించమన్నారు. 2025–26 ఖరీఫ్ సీజన్ కు సంబంధించి 50,585 మంది రైతుల నుంచి ధాన్యం సేకరించి వారి ఖాతాల్లో నగదు వేసినట్లు తెలిపారు. వనపర్తి జిల్లాలో 1,82,262 రేషన్ కార్డులు ఉండగా వాటిలో 73,214 కార్డులు ప్రజా ప్రభుత్వం లో కొత్తగా జారీ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 84,830 లబ్ధిదారులకు గృహజ్యోతి కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు అందించి కరెంటు బిల్లుల భారం తగ్గించిందాన్నారు. అదేవిధంగా జిల్లాలో మొత్తం 6,094 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి సొంతం ఇంటి కల నెరవేర్చమన్నారు. జిల్లాలో మొత్తం 8,258 స్వయం సహాయక సంఘాలకు రూ.28 కోట్ల వడ్డీ లేని రుణాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. మహిళలకు 97,076 ఏక రూప చీరలు, 70,516 మందికి చేయూత పెన్షన్ లు అందించడం జరిగిందన్నారు. విద్యాశాఖ పై ప్రత్యేక చొరవ తీసుకున్న ప్రభుత్వం గతేడాదితో పోలిస్తే పదో తరగతి ఫలితాల్లో మెరుగైన స్థానాన్ని సాధించిందని తెలిపారు97% ఉత్తీర్ణతతో రాష్ట్రంలో 19వ స్థానాన్ని సాధించిందని తెలిపారు. ఈ సందర్భంగా బాల భరోసా కార్యక్రమం కింద జిల్లా సంక్షేమ శాఖ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ల సంయుక్త ఆధ్వర్యంలో 16 మంది చిన్నారులకు వినికిడి పరికరాలను పంపిణీ చేశారుఅనంతరం వనపర్తి, చిన్నంబావి మండలాలకు చెందిన మహిళా సమాఖ్యలకు ఇందిరా మహిళా శక్తి కింద బస్సులను అందజేశారు. జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పలువురు రైతులకు పచ్చిరొట్ట, జీలుగా విత్తనాలను పంపిణీ చేశారు అనంతరం కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన స్టాల్స్, ఫోటో ప్రదర్శనల్ని ముఖ్య అతిథులు సందర్శించి పరిశీలించారు. కార్యక్రమం లో జిల్లా గ్రంథాలయం ఛైర్మెన్ గోవర్ధన్ సాగర్, వనపర్తి మున్సిపాలిటీ ఛైర్పర్సన్ మాధవి, పెబ్బేరు మునిసిపల్ ఛైర్మన్ శ్రీనివాస్ గౌడ్, కొత్తకోట మునిసిపల్ ఛైర్పర్సన్ అరుణ, ఆత్మకూరు మునిసిపల్ ఛైర్పర్సన్ నాగమణి, అమరచింత మునిసిపల్ ఛైర్పర్సన్ సువర్ణ, వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ శ్రీనివాస్ గౌడ్, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆసరా పెన్షన్ దారులు లైవ్ వెరిఫికేషన్ చేసుకోవాలి

**సికింద్రాబాద్ :** ఆసరా పెన్షన్ లబ్ధిదారులు లైవ్ వెరిఫికేషన్ అప్డేట్ కచ్చితంగా చేసుకోవాలని సికింద్రాబాద్ మండల్ రెవెన్యూ ఆఫీసర్ పాండు నాయక్ మీడియాకు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు ఒంటరి మహిళలకు అందిస్తున్న ఆసరా పింఛన్ లైవ్ వెరిఫికేషన్ కార్యక్రమం చేపట్టిందని ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు సికింద్రాబాద్ మండల్ పరిధిలోని 17500 మంది ఆసరా పెన్షన్ లబ్ధిదారుల లైవ్ వెరిఫికేషన్ కార్యక్రమం ప్రతిరోజు ఉదయం 10 గంటల నుండి 5 గంటల వరకు ప్రతి ఇంటికి వెళ్లి పెన్షన్ తీసుకునే లబ్ధిదారున్ని లైవ్ స్కానింగ్ ఫోటో సిబ్బంది వారికి కేటాయించిన ప్రాంతాలకు వెళ్లి తీసుకుంటున్నారని తెలిపారు. ఫోటో తీసుకునే సమయంలో కచ్చితంగా ఆధార్ కార్డు నెంబరు నమోదు చేసి చేస్తున్నామని వివరించారు. కొన్ని ప్రాంతాలలో స్థానికంగా ఉన్నటువంటి నాయకుల సహకారంతో కమ్యూనిటీ హాల్లో నీడ పట్టున ఉండేవిధంగా లబ్ధిదారులకు సమాచారాన్ని అందించి లైవ్ వెరిఫికేషన్ చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల జూన్ 15వ తేదీ వరకు లైవ్ వెరిఫికేషన్ సికింద్రాబాద్ మండల పరిధిలో జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని లైవ్ వెరిఫికేషన్ ఫోటో దిగాల్సిందిగా కోరారు. లైవ్ వెరిఫికేషన్ లో ఫోటో దిగని మునుముందు ఈ ఆసరా పింఛన్ కి అనహర్హుల జాబితాలో చేరుస్తామని తెలిపార. కొన్ని అన్యాయ కారణాలవల్ల సాఫ్ట్వేర్ అప్డేట్ తో పాటు నెట్వర్క్ మొరా ఇస్తే తాత్కాలికంగా సేవలు నిలిపి తిరిగి కొనసాగిస్తామని తెలిపారు.

## మక్తాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ -

**సికింద్రాబాద్:** ప్రస్తుతం ఎండ తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో మక్తాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం సోమ సుందరం వీధి, మక్తాల ఫౌండేషన్ కార్యాలయం వద్ద ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మక్తాల ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మక్తల జలంధర్ గౌడ్ ప్రారంభించారు. వేసవి దాహార్తిని తీర్చేందుకు చేపట్టిన ఈ కార్యక్రమంలో సుమారు 1000 మందికి పైగా చల్లని మజ్జిగను పంపిణీ చేశారు. మజ్జిగ స్వీకరించిన ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా ఫౌండేషన్ కొనసాగించాలని కోరారు. ఈ సందర్భంగా జలంధర్ గౌడ్ మాట్లాడుతూ, "ఎండ తీవ్రత నుండి ప్రజలకు ఉపశమనం కలిగించడమే మా లక్ష్యం. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఫౌండేషన్ సభ్యులకు, కాలనీ వాసులకు పేరుపేరునా ధన్యవాదాలు" అని తెలిపారు. అలాగే "ఎండ తీవ్రతను తగ్గించుకోవాలంటే ప్రతి పౌరుడు బాధ్యతగా మొక్కలు నాటి, పర్యావరణాన్ని కాపాడాలి" అని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జె.వి. సూర్య ప్రకాష్, హరికుమార్, ప్రసన్నకుమార్, మహేష్ పూజ, వేణుగోపాల్, సుబ్రహ్మణ్యం, జె.వి. భాస్కర్, సులోచన, నరేష్ కుమార్, కృష్ణ, శివకుమార్, వెంకట మోహన్, కిరణ్, శ్రీధర్ గౌడ్, శ్రీనివాస్, సాయి తదితరులు పాల్గొన్నారు

## కలెక్టర్ కార్యాలయంలో జరిగిన 99 రోజుల ప్రజా పాలనా - ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి సమావేశం

**యాదాద్రి భువనగిరి** కలెక్టర్ కార్యాలయంలో జరిగిన 99 రోజుల ప్రజా పాలనా – ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి సమావేశం లో ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, రాష్ట్ర మహిళా కార్పొరేషన్ ఛైర్పర్సన్ బండ్రు శోభారాణి, యాదాద్రి భువనగిరి జిల్లా డిప్యూటీ కలెక్టర్ భాస్కర్ రావు, యాదగిరిగుట్ట, ఆలేరు మున్సిపాల్ ఛైర్పర్సన్లు మరియు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.....

## ధాన్యం కొనుగోళ్లు త్వరగా పూర్తి చేయాలి

**కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెనువెంటనే మిల్లులకు తరలించాలి**

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్ లత**

**జగిత్యాల:** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రం, పెగడపల్లి మండలంలోని బతికెపల్లి ఆరవెల్లి గ్రామల్లో ని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రాలలో జరుగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వేగంగా కొనుగోలు ప్రక్రియను కొనసాగించాలని అధికారులకు సూచించారు. కేంద్రాలలో హమలీలు తగిన సంఖ్యలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ధాన్యం లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేసి లారీలను ఆలస్యం లేకుండా మిల్లులకు తరలించాలని ఆదేశించారు. అలాగే ట్రక్ షీట్ నమోదు, ట్యాబ్ ఎంట్రీలు వంటి అన్ని డాక్యుమెంటేషన్ పనులను సమయానికి పూర్తి చేయాలని, ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలని స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాలలో పారదర్శకత పాటించడంతో పాటు రైతులకు సరైన సమాచారం అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలు సమయంలో తేమ శాతం, నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పరిశీలించాలని, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఎటువంటి అవకతవకలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిఎస్ఓ జితేందర్ రెడ్డి, తహసీల్దార్, డిటి సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది, కేంద్రల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.


## జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకు కృషి చేస్తా

**మంత్రి సీతక్క**

**ములుగు :** ములుగు జిల్లాలో అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇప్పించేందుకు కృషి చేస్తానని రాష్ట్ర పంచాయతీరాజ్, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. ఈ మేరకు శుక్రవారం ములుగు జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఇటీవల నూతనంగా ఎన్నికైన టియుడబ్ల్యూజె (ఐజెయు) యూనియన్ కార్యవర్గం మంత్రి సీతక్కను మర్యాదపూర్వకంగా కలిసి, మెమొంటో అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ములుగు జిల్లాలో జర్నలిస్టులు ఐకమత్యంతో పనిచేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. జర్నలిస్టులో సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. త్వరలోనే జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని అన్నారు. జర్నలిస్టుల ప్రధాన సమస్య అయిన ఇళ్ల స్థలాలకు రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే మంచి శుభవార్త వెలువడనుందని తెలిపారు. అనంతరం జర్నలిస్టులకు శాలువ కప్పి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం జిల్లా కలెక్టర్ ,ఎస్పీలను మర్యాద పూర్వకంగా కలిసి మెమంటో అందించి, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఐజెయు జిల్లా అధ్యక్షుడు ఎండి షఫీ అహ్మద్, కార్యదర్శి చిదురాల వాసు, ఉపాధ్యక్షులు బిక్కనూరి సుమన్, చింతల దేవేందర్, ఆలుగొండ రమేష్, ఎనగందుల శంకర్, సునర్కాని శ్యామ్, సునార్కని మల్లేష్. హబీబ్ ఖాన్ కొత్తగట్టు నరసింహచారి, జంపాల శ్యామ్, నాయకపు రాజు సుంకరి సంపత్ రావు, గాదె సుమన్ వివిధ జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు

## సెక్రటేరియట్ వద్ద ధర్నా.. కవితను అదుపులోకి తీసుకున్న పోలీసులు

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర సచివాలయం ముట్టడికి యత్నించిన తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితతో పాటు ఆ పార్టీ శ్రేణులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రాష్ట్రంలో రైతులు పండించిన ధాన్యాన్ని ఎలాంటి జాప్యం లేకుండా తక్షణమే కొనుగోలు చేయాలని, ధాన్యంలో తరుగు పేరిట క్వింటాకు కిలోల కొద్దీ కోత విధిస్తూ రైతులను నిలువునా ముంచేసే విధానాన్ని వెంటనే ఆపాలని డిమాండ్ చేస్తూ కవిత ఆధ్వర్యంలో ఈరోజు సెక్రటేరియట్ వద్ద భారీ ధర్నా నిర్వహించారు. సచివాలయం ముందు పెద్ద ఎత్తున చేరిన టీఆర్ఎస్ శ్రేణులు కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా, రైతులకు మద్దతుగా నినాదాలు చేస్తూ రోడ్డుపై బైఠాయించారు. దీంతో అక్కడ ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ధర్నా చేస్తున్న కవితతో పాటు ఇతర ముఖ్య నాయకులను, మహిళా కార్యకర్తలను పోలీసులు దుపులోకి తీసుకున్నారు. వారిని పోలీస్ వాహనాల్లో అక్కడి నుంచి పోలీస్ స్టేషన్కు తరలించారు.



# పెద్ది ఐటమ్ సాంగ్.. ప్రోమో అదుర్స్..!


రామ్ చరణ్ హీరోగా వస్తోన్న రూరల్ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా పెద్ది. ఈ మూవీ కోసం మెగా ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ చిత్రంలో చెర్రీ సరసన బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ కనిపించనుంది. బుచ్చిబాబు డైరెక్షన్‌లో వస్తోన్న ఈ సినిమా జూన్ 4న థియేటర్లలో సందడి చేయనుంది. ఇప్పటికే ట్రైలర్ రిలీజ్ కాగా.. సూపర్ హిట్ ఖాయమంటూ మెగా ఫ్యాన్స్ ఫుల్ జోష్‌లో ఉన్నారు. అంతేకాకుండా ఈ మూవీ ఓ స్పెషల్ సాంగ్ కూడా ఉందని మేకర్స్ ప్రకటించారు. ఈ ఐటమ్ సాంగ్ కోసం చాలా మంది హీరోయిన్ల పరిశీలించిన మేకర్స్.. చివరికీ కోలీవుడ్ బ్యూటీ శృతిహాసన్‌ను ఎంపిక చేశారు. ఈ సాంగ్‌లో రామ్ చరణ్ సరసన శృతిహాసన్ స్టెప్పులు వేయనుంది. తాజాగా ఈ పాటకు సంబంధించిన ప్రోమోను మేకర్స్ రిలీజ్ చేశారు. హల్లల్లో హల్లల్లో అంటూ సాగే ఈ పాట ప్రోమో చూస్తుంటే మెగా ఫ్యాన్స్‌ను ఊపేయడం ఖాయంగా కనిపిస్తోంది. ఈ ఫుల్ సాంగ్‌ను మే 23న భోపాల్‌లో జరగనున్న ఈవెంట్‌లో రిలీజ్ చేయనున్నారు.

# కోలీవుడ్‌లోకి జాన్వీ కపూర్ గ్రాండ్ ఎంట్రీ .. యువ హీరోతో జత కట్టడంపై భారీ బజ్!



బాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న యువ నటి జాన్వీ కపూర్ ఇప్పుడు దక్షిణాది చిత్రసీమలో తన ప్రస్థానాన్ని మరింత విస్తరించే దిశగా అడుగులు వేస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. దివంగత అతిలోక సుందరి శ్రీదేవి వారసురాలిగా బాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చిన జాన్వీ, ఇప్పటికే టాలీవుడ్‌లో దేవర, పెద్ది సినిమాలతో ప్రేక్షకులకు దగ్గరయ్యారు. ఇప్పుడు ఆమె తమిళ చిత్రసీమలోకి అడుగుపెట్టబోతున్నారనే వార్త సినీ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది.తాజా సమాచారం ప్రకారం, విలక్షణ నటుడు విక్రమ్ కుమారుడు, యువ హీరో ధ్రువ్ విక్రమ్ సరసన జాన్వీ నటించే అవకాశం ఉన్నట్లు కోలీవుడ్‌లో బలమైన ప్రచారం జరుగుతోంది. ఈ ఇద్దరు స్టార్ కిడ్స్ తొలిసారి ఒకే చిత్రంలో జంటగా కనిపించబోతుండటంతో ప్రాజెక్ట్‌పై అంచనాలు పెరుగుతున్నాయి. ధ్రువ్ విక్రమ్ ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. ఆయన తదుపరి చిత్రాన్ని యువ దర్శకుడు గణేష్ కే బాబు తెరకెక్కించనున్నట్లు సమాచారం. గతంలో యూత్‌కు బాగా కనెక్ట్ అయిన రొమాంటిక్ కథలతో ఆకట్టుకున్న దర్శకుడు, ఈసారి కూడా ప్రేమ, భావోద్వేగాలు, యాక్షన్ అంశాలను కలిపిన ఒక యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌ను సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ కథను నేటి యువతకు దగ్గరయ్యేలా రూపొందిస్తున్నారని, ఇందులో ప్రేమకథతో పాటు బలమైన భావోద్వేగ అంశాలు కూడా ఉండనున్నాయని టాక్ వినిపిస్తోంది. జాన్వీ గ్లామర్ ఇమేజ్‌తో పాటు ధ్రువ్ నటన శైలిని దృష్టిలో పెట్టుకుని కథను డిజైన్ చేసినట్లు సినీ వర్గాల్లో చర్చ సాగుతోంది. అలాగే ఈ చిత్రానికి భారీ నిర్మాణ విలువలు ఉండనున్నాయని సమాచారం. ప్రముఖ నిర్మాణ సంస్థ ఈ ప్రాజెక్ట్‌ను గ్రాండ్ స్కేల్‌లో నిర్మించేందుకు ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది. విజువల్స్, మ్యూజిక్, టెక్నికల్ అంశాల విషయంలో ఎక్కడా రాజీ పడకుండా సినిమాను రూపొందించాలనే ఆలోచనలో మేకర్స్ ఉన్నారని టాక్.ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన ప్రీ-ప్రొడక్షన్ పనులు కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. స్క్రిప్ట్ ఫైనలైజేషన్, లొకేషన్ ఎంపిక వంటి పనులు చివరి దశకు చేరుకున్నాయని సమాచారం. త్వరలోనే ఈ ప్రాజెక్ట్‌పై అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. ఇంకా ఆసక్తికర అంశం ఏమిటంటే.. ఈ సినిమాను కేవలం తమిళ భాషకే పరిమితం చేయకుండా మల్టీ-లాంగ్వేజ్ విడుదల దిశగా ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. తమిళంతో పాటు తెలుగు, హిందీ భాషల్లో కూడా ఒకేసారి విడుదల చేసే అవకాశాలను మేకర్స్ పరిశీలిస్తున్నట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి.

# సత్యదేవ్ కొత్త సినిమా.. 'సమవర్తి' ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్!



టాలీవుడ్ నటుడు సత్యదేవ్ సరికొత్త యాక్షన్ మోడ్‌లోకి మారిపోయాడు. ఆయన హీరోగా నటిస్తున్న 16వ చిత్రానికి సంబంధించిన క్రేజీ అప్‌డేట్ తాజాగా వచ్చింది. ఈ చిత్రానికి 'సమవర్తి' అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను ఖరారు చేస్తూ మేకర్స్ అదిరిపోయే ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. 'ఆరంభం' ఫేమ్ అజయ్ నాగ్ వి. దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కుతుండగా.. ఈ చిత్రాన్ని ఒక పవర్‌ఫుల్ ఎకలాజికల్ యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందిస్తున్నారు మేకర్స్. తాజాగా విడుదల చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్‌లో సత్యదేవ్ చేతిలో గొడ్డలి పట్టుకుని, మునుపెన్నడూ చూడని రీతిలో ఊరమాస్ లుక్‌లో కనిపిస్తూ సినిమాపై అంచనాలను భారీగా పెంచేశారు. ఒక వైల్డ్ రైడ్‌లా సాగే ఈ కథలో సత్యదేవ్ పాత్ర ఎంతో వైవిధ్యంగా ఉండబోతోందని చిత్రబృందం పేర్కొంది. రుద్ర పిక్చర్స్ మరియు పంచభూత అఫీషియల్ బ్యానర్లపై జక్కిడి శివ, శశిధర్ సంయుక్తంగా ఈ హై-బడ్జెట్ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ వైల్డ్ యాక్షన్ థ్రిల్లర్‌లో దిలీష్ పోతన్, రాజీవ్ కనకాల, రవీంద్ర విజయ్ తదతర నటీనటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# కేన్స్‌లో మరోసారి మెరవనున్న ఐశ్వర్య రాయ్.. రూమర్లకు చెక్ పెట్టిన మాజీ ప్రపంచ సుందరి!



ప్రపంచ సినీ అభిమానుల దృష్టిని ఆకర్షించే ప్రతిష్ఠాత్మక కేన్స్ చలనచిత్రోత్సవం ప్రతి ఏడాది ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. ఈ వేడుకల్లో బాలీవుడ్ స్టార్ నటి ఐశ్వర్య రాయ్ బచ్చన్ ఎప్పుడూ తన ప్రత్యేక శైలి, అద్భుతమైన దుస్తులతో అందరి దృష్టిని ఆకర్షిస్తూ ఉంటారు. అయితే ఈసారి ఆమె కేన్స్ వేడుకలకు హాజరుకావడం లేదంటూ గత కొద్ది రోజులుగా సామాజిక మాధ్యమాల్లో పలు వార్తలు వైరల్ అయ్యాయి. ఈ ప్రచారంతో అభిమానుల్లో నిరాశ నెలకొనగా, ఇప్పుడు ఆ ఊహాగానాలకు ఐశ్వర్య స్వయంగా తెరదించారు. తాజాగా ఆమె తన కుమార్తెతో కలిసి ఫ్రాన్స్‌కు బయల్దేరినట్లు సమాచారం . దీంతో కేన్స్ చలనచిత్రోత్సవం చివరి రోజు కార్యక్రమాల్లో ఆమె పాల్గొననున్నట్లు స్పష్టత వచ్చింది. ఈ వార్తతో అభిమానుల్లో మళ్లీ ఉత్సాహం నెలకొంది. ప్రతీ ఏడాది ఒక ప్రముఖ అంతర్జాతీయ బ్రాండ్ తరఫున కేన్స్ వేదికపై సందడి చేసే ఐశ్వర్య, ఈసారి ఆ బ్రాండ్‌కు సంబంధించిన ప్రచార కార్యక్రమాల్లో కనిపించకపోవడంతో అనేక సందేహాలు వ్యక్తమయ్యాయి. ఆమె స్థానంలో బాలీవుడ్ నటి అలియా భట్ పాల్గొననున్నారంటూ కూడా వార్తలు వినిపించాయి. దీంతో ఐశ్వర్య అభిమానులు నిరాశ వ్యక్తం చేశారు. అయితే తాజాగా ముంబయి విమానాశ్రయంలో ఐశ్వర్య కనిపించడంతో ఆ వార్తలకు పూర్తిగా తెరపడింది. ఇప్పుడు ఆమె కేన్స్ రెడ్ కార్పెట్‌పై ఎలాంటి రూపంలో కనిపించనున్నారనే ఆసక్తి అభిమానుల్లో పెరిగింది. గతంలో ఎన్నో సందర్భాల్లో తన వినూత్నమైన ఫ్యాషన్ ఎంపికలతో ఆమె ప్రత్యేక గుర్తింపు సంపాదించారు. 2002లో తొలిసారిగా కేన్స్ చలనచిత్రోత్సవానికి హాజరైన ఐశ్వర్య అప్పటి నుంచి ప్రతి ఏడాది తన ప్రత్యేక శైలితో ఆకట్టుకుంటూనే ఉన్నారు. ముఖ్యంగా గతేడాది భారతీయ సంప్రదాయానికి ప్రతీకగా చీరలో కనిపించిన ఆమె అందరి ప్రశంసలు అందుకున్నారు. నుదుటిపై సింధూరంతో కనిపిస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆమె ప్రతి ఏడాది కేన్స్ వేదికపై చేసే సందడి ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారుతుంటుంది. ఇప్పుడు మరోసారి ఆమె రెడ్ కార్పెట్‌పై ఎలాంటి శైలితో అభిమానులను ఆకట్టుకుంటారో అన్న ఆసక్తి సినీ, ఫ్యాషన్ వర్గాల్లో నెలకొంది. అభిమానులు కూడా ఐశ్వర్య ప్రత్యేక లుక్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# సూర్యకు సెన్సేషనల్ కంబ్యాక్.. బాక్సాఫీస్‌పై దండయాత్ర రూ.300 కోట్ల క్లబ్‌లో చేరుతుందా?

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య అభిమానులు ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న భారీ కంబ్యాక్ ఎట్టకేలకు నిజమైంది. గత కొంతకాలంగా సరైన కమర్షియల్ బ్లాక్‌బస్టర్ కోసం ఎదురుచూస్తున్న సూర్యకు తాజాగా వచ్చిన 'కరుప్పు' చిత్రం ఆ లోటును పూర్తిగా తీర్చేసినట్టు కనిపిస్తోంది. తెలుగులో 'వీర భద్రుడు' పేరుతో విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద అద్భుతమైన వసూళ్లతో దూసుకుపోతోంది. విడుదలైన మొదటి వారం ముగిసేలోపే ఈ సినిమా రికార్డు స్థాయి కలెక్షన్లు సాధించి ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యానికి గురి చేసింది. సాధారణంగా పెద్ద సినిమాలు మొదటి వారంలో భారీ వసూళ్లు నమోదు చేయడం కొత్త విషయం కాదు. కానీ 'కరుప్పు' సాధించిన నంబర్లు మాత్రం ఇప్పుడు కోలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం ఈ చిత్రం కేవలం ఏడు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.200 కోట్ల మార్క్‌ను దాటేసి మొత్తం రూ.207 కోట్ల గ్రాస్ వసూలు చేసింది. దీంతో ఇది సూర్య కెరీర్‌లో ఇప్పటివరకు వచ్చిన చిత్రాల్లో అత్యంత వేగంగా భారీ వసూళ్లు సాధించిన సినిమాగా నిలిచిందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటివరకు సూర్య కెరీర్‌లో ఎన్నో హిట్ చిత్రాలు వచ్చినా, ఈ స్థాయిలో భారీ ఓపెనింగ్స్‌తో పాటు స్థిరమైన వసూళ్లు రావడం అభిమానులను మరింత ఆనందంలో ముంచెత్తుతోంది. ముఖ్యంగా తమిళనాడులో సినిమా అద్భుతమైన రన్ కొనసాగిస్తుండగా, తెలుగు రాష్ట్రాలు, కర్ణాటక, కేరళతో పాటు ఓవర్సీస్ మార్కెట్లలో కూడా మంచి స్పందన లభిస్తోంది. వీకెండ్ తర్వాత కూడా వసూళ్లు బలంగా కొనసాగడం సినిమాకు ఉన్న బలమైన మౌత్ టాక్‌ను సూచిస్తోంది. ఇప్పుడు ట్రేడ్ విశ్లేషకుల దృష్టి మొత్తం సినిమా తదుపరి లక్ష్యంపై పడింది. ప్రస్తుతం 'కరుప్పు' రూ.300 కోట్ల గ్రాస్ మార్క్ వైపు దూసుకెళ్తోందని వారు అంచనా వేస్తున్నారు. ఇదే స్పీడ్ కొనసాగితే సూర్య కెరీర్‌లోనే కాదు, కోలీవుడ్‌లో కూడా మరో భారీ గ్రాసర్‌గా ఈ చిత్రం చరిత్ర సృష్టించే అవకాశం ఉందని చెబుతున్నారు. ఈ చిత్రానికి దర్శకుడు ఆర్జే బాలాజీ దర్శకత్వం వహించగా, సంగీత దర్శకుడు సాయి అభ్యంకర్ సంగీతం అందించారు. ప్రముఖ నిర్మాణ సంస్థ డ్రీమ్ వారియర్ పిక్చర్స్ ఈ చిత్రాన్ని నిర్మించింది. కథ, ఎమోషన్స్, యాక్షన్ అంశాలు, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ కలిసి సినిమాను ప్రేక్షకులకు మరింత దగ్గర చేసినట్టు సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.ఇప్పుడు అందరి చూపు ఒక్కటే ..'కరుప్పు' రూ.300 కోట్ల క్లబ్‌లో చేరుతుందా? లేక అంతకుమించి కొత్త రికార్డులకు శ్రీకారం చుడుతుందా అన్నది చూడాలి.



Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com